RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 | సంచిక : 47 | ఆదిలాబాద్ | గురువారం,జూన్ 19, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12





# బనకచర్లపై అఖిలపక్ష ఎంపీల భేటి..

## ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపైహైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం అఖిలపక్ష ఎంపీలహాభేటీని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు కాంగ్రెస్ ఎంపీలు రేణుకా చౌదరి, మల్లు రవి, బలరాం నాయక్, సురేష్ షెట్కర్, కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘురాం రెడ్డి, బీజేపీ నుంచి ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు, ఎంఐఎం నుంచి ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, బీఆరెస్ నుంచి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



## నిజ్జర్ హత్యతో మళ్లీ బలపడుతున్న భారత్-కెనడా మధ్య సంబంధాలు

న్యూ డిల్లీ జూన్ 18:నిజ్జర్ హత్యతో దెబ్బతిన్న భారత్-కెనడా మధ్య సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇటీవలే జరిగిన కెనడా ఎన్నికల్లో అధికార మార్పు జరగడం.. తాజాగా ప్రధాని మోదీ కెనడా పర్యటనతో మొత్తం మారిపోయింది. ట్రూడో పాలనలో తెగిపోయిన సంబంధాలు ఇప్పుడు మళ్లీ బలపడుతున్నాయి.రెండు దేశాల మధ్య పూర్తి దౌత్య సేవలను తిరిగి ఇరు దేశాలూ తాజాగా అంగీకారానికి వచ్చాయి. కెనడాలో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీ తో మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు.

ఈ సందర్భంగా దౌత్యవేతలను తిరిగి నియమించడంపై ఏకాభిప్రాయం కుదిరింది. ఇరుదేశాల పౌరులు, వ్యాపారాలకు సాధారణ సేవలను పునరుద్ధరించే లక్ష్యంతో కొత్త హై కమిషనర్లను నియమించడానికి అంగీకరించినట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ తెలిపారు. ఈ సమావేశం ముఖ్యమైనదని భావిస్తున్నానని అన్నారు.

## కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

♦ మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్ :- భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇండ్ల నిర్మాణం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. "వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబర్ 1న ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఆనాడు ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశారు. బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే 2023 డిసెంబర్ 7వ తేదీ వరకు వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారు. ఆ బాధితులు ఇండ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు.. ఉన్న



ఇండ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించడం జరిగింది. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నాను. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారు. కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న ఇల్లు పోయింది. ప్రజల అవసరాలను ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనం" అని అన్నారు.నేడు క్షేత్రస్థాయిలో పర్యటన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నాడు రెండు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించనున్నారు. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నాను. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారు. కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న ఇల్లు పోయింది. ప్రజల అవసరాలను ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనం" అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నాడు రెండు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించనున్నారు.

## ఇకపై గ్రామీణ తాగునీటి సమస్య ఫిర్యాదుల కోసం నాలుగు అంకెల టోల్ ఫ్రీ నంబర్

### ప్రజలకు సులువుగా గుర్తుండేలా నూతన నంబర్

సీఎం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు 11-అంకెల టోల్ ఫ్రీ నంబర్ స్థానంలో 1916

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టోల్ ఫ్రీ నెంబర్

టోల్ ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్న మిషన్ భగీరథ సిబ్బందిమిషన్ భగీరథ శాఖలో ప్రజల గ్రామీణ తాగునీటి సమస్య ఫిర్యాదులను పరిష్కరించడానికి 1800-599-4007 (11-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంది. మిషన్ భగీరథ ఈ టోల్ ఫ్రీ నంబర్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు, పైన చూపిన 11-అంకెల టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నందున, మిషన్ భగీరథ విభాగం గ్రామీణ ప్రజల తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకొనడానికి ప్రస్తుతం ఉన్న 1800-599-4007 (11-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ కు బదులుగా నాలుగు అంకెల 1916 (4-అంకెల) నంబర్ తో ఫిర్యాదులను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ నాలుగు అంకెల 1916 (4-అంకెల) టోల్ ఫ్రీ నంబర్ తో ప్రజలు రాష్ట్రంలో ఎక్కడి నుండైనా తమ తాగునీటి సమస్య ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.



మంత్రి వివేక్ వెంకటస్వామి బాధ్యతల స్వీకరణ కార్మిక సంక్షేమం, గనుల శాఖ మంత్రిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామి. మధ్యాహ్నం 12.30 గంటలకు సచివాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించి, మీడియాతో మాట్లాడారు.

## దేశానికి అన్నంపెట్టే అన్నదాతల చేతులకు సంకెళ్లు వేయడం అమానుషం-కేటీఆర్

♦ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో రైతులకు బేడీలు వేయడం రేవంత్ రెడ్డి రాక్షసత్వానికి పరాకాష్ట

♦ అన్నదాతలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

♦ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



సిరిసిల్లలో కాంగ్రెస్ నేత భూమిని కబ్బా చేయడంతో ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ : జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులకు పోలీసులు బేడీలు వేయడం పట్ల భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల చేతికి సంకెళ్లు వేసి అలంపూర్ కోర్టుకు తీసుకురావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. తమ భూముల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ కొన్ని నెలల నుంచి శాంతియుతంగా పోరాడుతున్న రైతుల మీద అక్రమ కేసులు పెట్టడంతో పాటు దొంగల మాదిరిగా బేడీలు వేసి ప్రజాస్వామ్య విలువలకు ఈ ప్రభుత్వం పాతర వేసిందని కేటీఆర్ మండిపడ్డారు..గతంలో తన అల్లుడి ఫార్మా కంపెనీని అడ్డుకుంటున్నారన్న అక్కసుతో లగచర్ల రైతులపై కూడా ఇదే విధంగా రేవంత్ రెడ్డి అమానుషంగా ప్రవర్తించాడని కేటీఆర్ మండిపడ్డారు. గుండెపోటుతో పడిపోయిన వ్యక్తికి కూడా కనికరం లేకుండా బేడీలు వేయించాడని, ఆ ఘటన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో మచ్చగా నిలుస్తుందన్నారు. ఇప్పుడు పెద్ద ధన్వాడ రైతులను లక్ష్యంగా చేసుకొని, పోలీసులతో హింసించడం ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు కేటీఆర్. ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందని, అన్నదాతలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి అన్నదాతల చేతిలో గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

## అమ్మాయిల డ్రెస్ సెన్స్ పై

### సినీ హీరో సుమన్ వ్యాఖ్యలకు ఐద్వా ఖండన

ఒక టీవీ ఛానల్ కి వాయిస్ ఇస్తూ హీరో సుమన్ అమ్మాయిల డ్రస్సు ల గురించి మాట్లాడిన మాటలు మహిళలని కించపరిచేలాగా ఉన్నాయి సొసైటీలో ప్రభావితం చేయగలిగిన వ్యక్తులు ఇలా మాట్లాడడం సరైనది కాదు అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మహిళలు ఏ రకమైన డ్రెస్సులు వేసుకోవాలి అనేది మహిళల సౌలభ్యం వారి ఇష్ట ఇష్టాలను బట్టి ఉంటుంది భారతదేశం ఒక సంప్రదాయకమైన దేశం ఈ దేశంలో మహిళలు సంప్రదాయంగానే ఉండాలి గుళ్ళకు వెళ్ళినప్పుడు బయట తిరిగేటప్పుడు ఎవరు చూడ్డానికి ఇలాంటి డ్రెస్సులు వేసుకుంటున్నారు ఇలాంటి డ్రెస్సులు వేసుకుంటే అత్యాచారాలు జరుగుతాయి అంటూ సుమన్ వ్యాఖ్యా నించడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. బే షరతుగా తన మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది మహిళలకి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది అందులో భాగంగానే మీడియాలో వచ్చే పోర్న్ సైట్స్ ని నిషేధించాలని మద్యాన్ని అశ్లీల చిత్రాలని అరికట్టాలని ఐద్వా డిమాండ్ చేస్తూ మూల కారణమైన సమస్యలను పరిష్కారం చేయకుండా ఆడవాళ్ళ గురించి వారి డ్రెస్ సెన్స్ గురించి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడడాన్ని ఐద్వా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది కాబట్టి ఎవరైనా మహిళలని కించపరిచేలా మాట్లాడడం చేస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

## తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

**మూడు రోజుల్లో 86.92 లక్షల ఎకరాలకు 5,215 కోట్లు రైతుల ఖాతాల్లో వేసాం -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్ : రాబోయే తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేసి తీరుతామని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకిపురంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఈనెల 16న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తూ వస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1,49,39,11 కోట్ల ఎకరాలకు తొమ్మిది వేల కోట్లు జమ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా వంటి కార్యక్రమాలతో ప్రతి సంవత్సరం రైతుల కోసం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.పదేళ్లు పరిపాలించిన వారు వరి వేస్తే ఉరే అన్నారు, మేము వ్యవసాయాన్ని పండుగల మారుస్తున్నాం, సరిగ్గా వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి వరి ఉత్పత్తి పెంచి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాం అన్నారు.

## సంపాదకీయం

# నరమేధంపై గ్రేటా తెగువ

హిట్లర్, ముస్సోలినీలను మించి నరమేధం సాగిస్తున్న నెతన్యాహు సర్కారుపై, దానికి సమస్త వనరులను కట్టబెడుతున్న అమెరికా తీరుపై ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. పసిబిడ్డలు, మహిళలనుసైతం శత్రువులుగా చూస్తూ సహాయ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన వారిని సైతం చంపుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం యువతను కదిలించివేస్తోంది. ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, పాలస్తీనా సంతతికి చెందిన యూరోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమాహసన్‌తోపాటు పన్నెండు మంది యువ కార్యకర్తల బఅందం ఈ నెల ఒకటిన సిసిలీ నుంచి బ్రిటీష్ నౌక మాడ్‌లీన్‌లో గాజాకు బయల్దేరింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆ స్థాయికి మించి 55 వేలమందికిపైగా అమాయ కులను, అందులోనూ అత్యధికంగా మహిళలు, చిన్నారులను ఇజ్రాయిల్ పొట్టన పెట్టుకుంది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ నాశనం చేసింది. ఇరవై లక్షలకుపైగా నివాసాలను భస్మీపటలం చేయడంతోపాటు డేరాల కింద తలదాచుకుంటున్న వారిని మాటిమాటికీ ఖాళీ చేయిస్తోంది. గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు తీసుకొచ్చే మానవతా సాయాన్ని సైతం అడ్డుకుంటోంది. పాలస్తీనా జాతి నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో మానవతా విపత్తులోకి నెట్టిన ఇజ్రాయిల్ దుర్మార్గం మత, జాతి ఉన్మాదులకు మానవత్వం ఉండదనడానికి మరో రుజువు.

ఈ ఘాతుకాలన్నీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేయాలని, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి పిల్లల కోసం పాలు, ఆహార పదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవనావసరాలను అందజేసేందుకు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన బ్రిటీష్ నౌక మాడ్‌లీన్ బయల్దేరింది. గాజాకు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లోనే ఈ నౌకను ఇజ్రాయిల్ నిర్బంధించడం, సహాయం అందకుండా చేయడం అమానుషం. నిర్బంధంలోకి తీసుకున్న గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా నలుగురిని స్వదేశాలకు పంపివేసింది. ఇజ్రాయిల్ నిర్బంధంలోనే ఉన్న మిగిలిన వారు స్వదేశాలకు వెళ్లడానికి నిరాకరించి, ఆందోళన చేస్తున్నారు. తనను, తన సహచరులను అంతర్జాతీయ జలాల్లో కిడ్నాప్ చేశారన్న గ్రేటా ఇజ్రాయిల్ అధికారులు తమ పట్ల వ్యవహరించిన అమానవీయమైన తీరు పాలస్తీనియన్ల వేదనతో పోలిస్తే లెక్కలోకి రాదన్నారు. దిగ్బంధనాన్ని ఛేదించడం దేశాల చట్టపరమైన బాధ్యత, మనందరి నైతిక బాధ్యత అన్న ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఫ్రాన్సెసా అల్బనీస్ మాటలను లెక్కచేయని ఇజ్రాయిల్, అమెరికాల తీరు దుర్మార్గం. ఈ ప్రతిఘటన ద్వారా ఇజ్రాయిల్ నరమేధాన్ని మరోసారి అంతర్జాతీయ సమాజం ముందుంచిన గ్రెటా థన్‌బర్గ్ బృందం కృషి అభినందనీయం. ఇంతటి రాక్షసకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నేటికీ అమెరికా వంత పాడుతూనే ఉంది. గ్రెటాకు కాస్త కోపం ఎక్కువనుకుంటా, ముందుగా ఆమె కోపాన్ని తగ్గించుకునే క్లాసులకు వెళ్లాలంటూ ట్రంప్ ఉచిత సలహా ఇచ్చారు. 'ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి! నెత్తురుమండే శక్తులు నిండే సైనికులారా రారండి' అన్న శ్రీశ్రీ 'మరో ప్రపంచం' పిలుపు యువతకు అభ్యుదయ మార్గానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. అందువల్ల అటువంటి చచ్చు సలహాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఏమాత్రం ప్రభావితం చేయవు. ఇజ్రాయిల్ దుర్మార్గాలపై ఇటీవల అమెరికా గడ్డ మీద గర్జించిన యువ విజ్ఞాన వేత్త మేఘా వేమూరిని గుర్తు చేసుకోవడం అవసరం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజాలో విశ్వవిద్యాలయాలే లేకుండా పోయాయి' అంటూ తన భవిష్యత్‌ను సైతం పణంగా పెట్టి ప్రశ్నించిన ఆమె తీరు యువతకు స్ఫూర్తిదాయకం. పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడటమే నేరమన్నట్టు ప్రతిష్టాత్మక హార్వర్డ్ సహా పలు యూనివర్సిటీలకు నిధులను నిలిపివేస్తున్న, విద్యార్థులను విచక్షణా రహితంగా అరెస్టులు చేస్తూ, బేడీలు వేసి పంపిస్తున్న మితవాద ట్రంప్ పాలనలో భారత సంతతికి చెందిన మేఘా చూపినపాటి తెగువ చూపలేని మోడీ సర్కారు తీరు సిగ్గుచేటు. మనదేశంలో పెరుగుతున్న ఉన్మాదాన్ని ఆదిలోనే అడ్డుకోవడం ఎంత అత్యవసరమో ఇజ్రాయిల్ పరిణామాలు హెచ్చ రిస్తున్నాయి. దురాక్రమణదారైన ఇజ్రాయిల్ పట్ల సందిగ్ధ, బుజ్జగింపు ధోరణిని ఇప్పటికైనా కేంద్రం విడనాడాలి. అమాయకుల ఊచకోతను, యుద్ధ నేరాలను ఖండించాలి.

సైనిక, భద్రతా సహకారాన్ని నిలిపివేయాలి. శతాబ్దానికిపైగా పాలస్తీనాకు అండగా నిలిచిన మనదేశ చారిత్రక వైఖరిని కొనసాగించాలి. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు సంఘీభావం కోసం ఇచ్చిన వామపక్షాల పిలుపునకు సమస్త ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు, పార్టీలు, శాంతికాముకులు మద్దతుగా నిలవాలి.

# జగమెరిగిన మిమిక్రీ కళాకారుడు



భారత దేశంలో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు. ఎంతో మంది ప్రముఖుల వందలాదిగా గొంతులను సునాయాసంగా, యధాతథంగా అనుకరించేవారు. భారత్‌లో అనుకరించి, నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుండి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండ రంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు గుర్తు పట్టారనుకుంటా. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవుడు. ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొందిన, తెలంగాణ గర్వించ దగ్గ ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ ( డిసెంబరు 28, 1932 – జూన్ 19, 2018 ) చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నారు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లిష్ ఉచ్చారణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచు కుంటూ అత్యున్నత స్థాయిని అందుకున్న ప్రతిభాశాలి. చిన్నతనంలో చిలకమర్తి లక్ష్మీ నరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపారు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. తెలుగు లోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చారు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చారు. 1953 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది..కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ, జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఆయనకు అంకిత మివ్వడం ఆయన గొప్ప తనాన్ని స్పష్టం చేస్తుంది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె. ఎన్. టి. యు, కాకతీయ విశ్వ విద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. తిరుపతిలో ఆయనకు గజారోహణం, పౌర సన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించారు. హనుమ కొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం నిర్మించారు. నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణం లోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండగా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వద్దాది సుబ్బా రాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలంటే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించారు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవారు. అలా మొదలయ్యింది అయన మిమిక్రీ ప్రస్థానం. 1950 లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్ కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ ( బర్సరీ ) మంజూరు చేశారు. ఆ డబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేషాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్ తో సహా వినిపిస్తే, రామనర్సు పరమానంద భరితులై "యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్" అని, అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే ఆయనను 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్' గా ఎదిగేలా చేసాయి. 1953 లో ప్రభుత్వ పాఠశాల (జి సి ఎస్ స్కూలు హనుమకొండ) లో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మ సాగరం, హనుమకొండ లోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నత పాఠశాల, జనగామ, శంభునిపేట పాఠశాలల్లో పని చేశారు. అనంతర కాలంలో ప్రైవేటుగా బీ.ఏ. బీ. కాం పాసయ్యారు. తొలి ప్రదర్శన 1947 లో ఇచ్చారు. మలి ప్రదర్శన 1953 లో రాజమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్ లో బలరాజ సహానీ అధ్యక్షతన, గరికపాటి రాజారావు, దాడి గోవింద రాజులు, స్థానం నరసింహారావు, చాగంటి సన్యాసి రాజు తదితర ప్రముఖుల సమక్షంలో ఇచ్చారు. ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లో దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు. ఆస్ట్రేలియా, ఫిజీ దీవులు –1965, సింగపూర్, మలేషియా – 1968, పశ్చిమ జర్మనీ, ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా, కెనెడా, లెబనాన్ – 1971, ఐక్యరాజ్య సమితిలో ప్రదర్శన – 1971, సింగపూర్,మలేషియా – 1975, అమెరికా, కెనెడా – 1976, దక్షిణాఫ్రికా, మారిషస్, సీషెల్స్ – 1976, సింగపూర్, మలేషియా –1977, అమెరికా, కెనెడా – 1982, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ – 1987, మారిషస్ – 1990 తదితర దేశాలలో పర్యటించి ప్రదర్శనలు ఇచ్చారు. వేణుమాధవ్ గారు నిర్వహించిన పదవుల్లో ఎం.ఎల్.సీ (1972–78), ఎఫ్.డీ.సీ డైరెక్టర్ (1976–77), సంగీత నాటక అకాడమీ సభ్యుడు (1974–78), సౌత్ జోన్ కల్చరల్ కమిటీ, తంజావూరు సభ్యుడు, దూరదర్శన్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–94), టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–96), రైల్వే జోనల్ యూజర్స్ కమిటీ సభ్యుడు (1993–96), ఎ.పి.లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ సభ్యుడు (1972–75), రవీంద్ర భారతి కమిటీ సభ్యుడు (1974–78), ప్రభుత్వ అకాడమిక్ రివ్యూ కమిటీ సభ్యుడు (1975–76) తదితర పదవులు నిర్వహించారు. ధ్వన్యనుకరణ సామ్రాట్, మిమిక్రీ సామ్రాట్, చుపే రుస్తుం ధ్వన్యను కరణ చక్రవర్తి, కళా సరస్వతి, స్వర్ కే రాజా, ధ్వన్యను కరణ ప్రవీణ, ధ్వన్యను కరణ కళానిధి, మిమిక్రీ రత్న, విశ్వ విఖ్యాత ధ్వన్యను కరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరించాయి. 1977 ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి కళా ప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వ విద్యాలయం, 1992 కాకతీయ విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు...1997 కనకాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మ గౌరవ పురస్కారం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు – 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజేయ బడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌర సన్మానం జరిగాయి. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యేట కన్నుమూశారు. హనుమకొండ పట్టణంలో నిర్మింపబడ్డ 'డా.నేరెళ్ళ వేణుమాధవ్ గారి కళాప్రాంగణం ' సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చక్కని వేదికగా ఉపయోగ పడుతున్నది. నేరెళ్ళ వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్' ను స్థాపించి ప్రతియేటా తన పుట్టిన రోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులను పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు. 2017లో నేరెళ్ల వేణుమాధవ్ పేరుతో పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్‌ను విడుదల చేసింది. ఆయన పుట్టిన రోజైన డిసెంబర్ 28వ తేదీని తెలుగు రాష్ట్రాల్లో 'మిమిక్రీ డే'గా జరుపు కుంటారు



రామ కిష్టయ్య సంగన భట్ల...


# గణిశాస్త్ర మేధావి బ్లేజ్ పాస్కల్

అన్ని వయసులవారూ నేడు వాడే చిన్ని యంత్రం కాలుక్యులేటరు. కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతలు, భాగహారాలు ... ఒకటేమిటి, లెక్కల్లో వచ్చే ప్రతి అంశాన్నీ అతివేగంగా పరిష్కరించి తెరమీద చూపిస్తుంది. ఇది విద్యార్థులకు, వ్యాపార సంస్థలకు, అనేకులకు అనేక విధాలుగా ఉపయోగ పడుతుంది . దీన్ని కనుగొన్నశాస్త్రజ్ఞుడే బ్లెయిస్ పాస్కల్. పాస్కల్ (జూన్ 19, 1623 – ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రజ్ఞుడు, ఆధ్యాత్మిక తత్వవేత్త. బ్లేజ్ పాస్కల్ జూన్ 19, 1623 న ఫ్రాన్స్ యొక్క దక్షిణ –మధ్య ప్రాంతంలో ఆవర్గ్నే ప్రాంతంలో క్లెర్మాంట్‌లో జన్మించాడు. ఈ ప్రాంతం ఉంది. చిన్న వయసులోనే మరణించిన గణిత మహా మేధావి. ఫ్రాన్స్‌కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్య పరచే వాడట, 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజం లోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్ ను గణితం చదవడానికి ఎక్కువగా ఆసక్తి చూపాడు. అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న "యూనివర్సల్ థీరం ఆఫ్ జామెట్రీ" పాస్కల్ రూపొందించినదే. పదహారేళ్ల వయసులో శంఖు పరిచ్ఛేదాల గురించి గొప్ప వ్యాసం రాసి మహామహా గణితవేత్తలే ముక్కున వేలు వేసుకునేట్టు చేశాడు పాస్కల్. ఆ కృషిలో బయట పడ్డదే పాస్కల్ సిద్ధాంతంగా తరువాత పేరు పొందింది. శంఖు పరిచ్ఛేదంలో అంతర్లి ఖితమైన ఏదైనా షడ్భుజి యొక్క అభిముఖంగా ఉండే అంచులని కలుసుకునే వరకు పొడిగిస్తే, ఆ మూడు జతల అభిముఖ అంచులూ కలిసే మూడు ఖండన బిందువులూ ఒకే సరళరేఖలో ఉంటాయి. ఈ సిద్ధాంతం ప్రకారం... షడ్భుజి ఆరు భుజాలు (లేదా బాహువులు) గల బహుభుజి. ఆ భుజాలు సమానంగా ఉండనక్కర్లేదు. ఆరు



భుజాలు ఉన్నాయి గనుక ఒకటోది, నాలుగోది అభిముఖంగా ఉంటాయి. అలాగే 2–5, 3–6 జతల భుజాలు కూడా అభిముఖంగా ఉంటాయి. ఈ అభిముఖంగా ఉండే భుజాల జతలని పొడిగిస్తే ఎక్కడో అక్కడ కలుస్తాయి. అలా వచ్చిన మూడు ఖండన బిందువులు ఒకే సరళ రేఖ మీద ఉంటాయని సిద్ధాంతం చెప్తుంది. పాస్కల్ సిద్ధాంతం 1639 లో ప్రచురించ బడింది, "ది కోనిక్స్ ఎస్సే". పాస్కల్ యొక్క ఆధ్యాత్మిక షడ్భుజి అని పిలుస్తారు. ఆయనకు 17 ఏళ్ళు వచ్చినప్పుడు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డెస్ కార్టెస్ ఆయనలో ఒక గొప్ప మేధావిని చూసి ప్రశంసించాడు. అంతటి సమర్థుడు బ్లెయిసీ పాస్కల్. పాస్కల్ త్రిభుజం గురించి, దాని లక్షణాల గురించి 20ఏళ్ళ వయసుల ఓ పుస్తకం రాశాడు. పాస్కల్ జీవితమంతా ఫ్రాన్స్ లోనే గడిచింది. ఆయన తండ్రి అక్కౌంటెంట్ గా పని చేసేవాడు. రాత్రీ పగలూ లెక్కలు చేసేవాడు. తండ్రి పడుతున్న కష్టం చూచి పాస్కల్ లెక్కలు చేసే యంత్రాన్ని రూపొందించాడు. ఈ కాలిక్యులేటింగ్ మెషిన్ కూడికలు, తీసివేతలు, గుణింతాలు, భాగహారాలు వంటివి చేసిపెట్టేది. ఆ మెషీన్ పాస్కల్ తండ్రికి ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ యంత్రాన్ని తయారు చేయటానికి ఎవరూ ముందుకు రాలేదు. కారణం దానికయ్యే ఖర్చు ఎక్కువ కావటమే. అయినప్పటికీ చాలా కాలం తరువాత 1892 విల్లియం బరగ్స్ అనే అమెరికన్ పాస్కల్ నమూనాను ఆధారంగా చేసుకునే ఓ కాలిక్యులేటింగ్ మెషీన్ రూపొందించాడు. పాస్కల్ సూత్రం తెలియని విద్యార్థి ఉండరు. ద్రవ పదార్థంలో ఏదైనా ఒక బిందువు వద్ద పీడనాన్ని ఉపయోగించడం జరిగితే ఆ పీడన ప్రభావం ఆ ద్రవ పదార్థం అన్ని పైపులకు సమానంగా విస్తరిస్తుంది. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సిరెంజ్ ని, హైడ్రాలిక్ ప్రెస్ ను, హైడ్రాలిక్ బ్రేక్ ను రూపొందించటం జరిగింది. పాస్కల్ ఒక త్రిభుజాన్ని కూడా నిర్మించాడు. దీన్ని పాస్కల్ త్రిభుజం అంటారు. ఈ త్రిభుజం సహాయంతో ప్రాబబిలిటీ సమస్యలను సునాయాసంగా చేయవచ్చు. 1643 లో చేసిన గణిత శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త ఎవాంజెలిస్టా టోరిసెల్లి రూపొందించిన ప్రయోగాలను పునరావృతం చేశాడు. 1646 నుండి పాస్కల్ శూన్యతను తనిఖీ చేసే ఎంపికలను అధ్యయనం చేయడానికి తనను తాను అంకితం చేసుకున్నాడు. 1653 లో పాస్కల్ వాతావరణ పీడనం గురించి ఒక గ్రంథాన్ని ప్రచురించాడు. హైడ్రో స్టాటిక్స్ అంశం చాలా వివరణాత్మక రీతిలో అభివృద్ధి చేయబడిన మొదటి గ్రంథంగా ఇది పరిగణించ బడుతుంది. పాస్కల్ శాస్త్రవేత్త మాత్రమే కాదు. తత్వవేత్త కూడా. రచయిత కూడ, మతపరమైన పుస్తకాలను ఎన్నింటినో రాసాడు. జామెట్రీ, ప్రాబబిలిటీ, హైడ్రోస్టాటిక్స్, ఎంటగ్రల్ కాలిక్యులస్ ు అంశాల మీద ఎన్నో విలువైన పరిశోధనలు చేశాడు. పాస్కల్ ప్రధాన రచనలు పాస్కల్ యొక్క సిద్ధాంతం, పాస్కలిన్, శూన్యత యొక్క ఉనికి లేదా వాతావరణ పీడనంపై ప్రయోగాలు. 1659 లో తీవ్ర అనారోగ్యం పాలై, పాస్కల్ 1662 లో కన్ను మూశాడు. మొదటి కాలిక్యులేటర్ నుండి మొదటి ప్రజా రవాణా సేవ వరకు ఆవిష్కరణలతో అతను చిన్న వయస్సు నుండే ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చాడు. ఆయన వెలువరించిన శాస్త్రీయ వాస్తవాలు మాత్రం ఎంతో మందికి మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

# అనువంశిక రక్త రుగ్మత 'సికిల్ సెల్ అనీమియా'



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

తల్లితండ్రుల నుంచి సంక్రమించే జన్యులోప రుగ్మతగా "సికిల్ సెల్ రక్తహీనత'' ప్రమాదకరంగా మారుతోంది. శరీర కణజాలానికి ప్రాణవాయువు, ఆక్సీజన్‌ను అందించే రక్తంలోని ఎర్ర రక్త కణాలతో కూడిన హీమోగ్లోబిన్ ఉపకరిస్తుంది. ఆక్సీజన్‌ను సరఫరా చేస్తున్న ఎర్ర రక్త కణాలు గుండ్రంగా, మృదువుగా, ఫ్లెగ్జిబుల్‌గా ఉంటూ రక్త నాళాల గుండా సులభంగా ప్రవహిస్తూ, మన ఆరోగ్యానికి పునాదులు వేస్తున్నాయి. సికిల్ సెల్ రుగ్మత బారిన పడిన వ్యక్తుల ఎర్ర రక్త కణాలు దృఢంగా, గట్టిగా, అంటుకునే గుణంతో, సి–ఆకారంలో కొడవలి లేదా సికిల్ ఆకారంలో ఉంటాయి. ఆ సికిల్ కణాలు రక్తనాళాల్లో సులభంగా ప్రవహించకుండా, త్వరగా చనిపోతూ ఉంటాయి. ఇలాంటి సికిల్ సెల్ రుగ్మత ఉన్న వారిలో దీర్ఘకాలిక రక్తహీనత, నొప్పులు, అవయవాలకు హాని, ఇతర తీవ్రమైన అనారోగ్యాలను కలిగిస్తుంది. దీనినే సికిల్ సెల్ రుగ్మతగా పిలవడం జరుగుతోంది.

ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం–2025:

సికిల్ సెల్ రక్త రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షలతో గుర్తించడం, వ్యాధిగ్రస్తుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం, రోగుల కుటుంబాల్లో ఆత్మ విశ్వాసం పెంచడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఐరాస ఆమోదంతో ప్రతి ఏట 19 జూన్ రోజున "ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం (వరల్డ్ సికిల్ సెల్ అవేర్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం ఇతివృత్తంగా "స్వీయ అనుకూల వాదంతో పౌర సమాజాన్ని శక్తివంతం చేయడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

భారత్‌లో సికిల్ సెల్ భారం:

భారత గిరిజన తెగల్లో అత్యధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారుతోంది. 2011 వివరాల ప్రకారం 8.6 శాతం గిరిజన జనాభా లేదా 67.8 మిలియన్ల అభాగ్యులు సికిల్ సెల్ రుగ్మత బారిన పడ్డట్లు స్పష్టం అవుతున్నది. భారతదేశంలో యంపీ, ఛత్తీస్‌ఘడ్, ఝూర?ండ్, ఒడిసా, గుజరాత్, మహారాష్ట్ర లాంటి 17 రాష్ట్రాలు/యూటీల్లో అధికంగా కనిపిస్తున్న సికిల్ సెల్ వ్యాధిగ్రస్థులు కనిపిస్తున్నారు. వ్యాధి తీవ్రతను గుర్తించిన భారత ప్రభుత్వం "జాతీయ సికిల్ సెల్ రక్తహీనత నిర్మూలన మిషన్"ను తీసుకోని 2047 నాటికి ఈ వ్యాధిని నిర్మూలించడానికి పథక రచన చేసి అమలు పరుస్తున్నారు. ఈ మిషన్‌లో భాగంగా 2026 నాటికి 7 కోట్ల గిరిజనులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి కృషి జరుగుతోంది.

సికిల్ సెల్ వ్యాధికి కారణాలు:

జన్యువుల్లో మ్యుటేషన్ లేదా ఒకదానితో మరొకటి మార్పు చెందడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తిలో లోపం జరుగుతుంది. తల్లితండ్రులు ఇద్దరిలో ఇలాంటి జన్యు లోపాలు ఉన్నట్లు అయితే వారి సంతానానికి కూడా సికిల్ సెల్ రుగ్మత సంక్రమిస్తుంది. తల్లితండ్రుల్లో ఒక్కరికి మాత్రమే జన్యు లోపం ఉన్నట్లైతో పిల్లల్లో జన్యు లోపాలు కనిపించినప్పటికీ రోగ లక్షణాలు మాత్రం కనిపించకపోవచ్చని తెలుసుకోవాలి.

సికిల్ సెల్ వ్యాధులు (హీమోగ్లోబిన్–ఎస్ఎస్, ఎస్ఐ, ఎస్ బీటా–తలసేమియా లాంటివి) పలు రకాలుగా ఉంటాయని, వీటిని త్వరగా గుర్తించడం వల్ల వ్యక్తుల జీవితాల్లో ఆరోగ్యాలను పెంచవచ్చని, ఆరోగ్య సురక్ష గొడుగు పట్టవచ్చని తెలుసుకోవాలి.

# తల్లిదండ్రులను పెంచిన పది మంది పిల్లలు వారిని పోషించడంలో ఎందుకు విఫలమవుతున్నారు?

పెద్దపల్లి జిల్లా: జూన్, 18 (వుదయం) ప్రతినిధి గ్రామాల్లో తల్లిదండ్రులను పది మంది పిల్లలు కలసి పోషించలేరా?" ఇది కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య కాదు. ఇది సమాజం మారుతున్న మనస్తత్వాన్ని బహిర్గతం చేస్తున్న సజీవ ఉదాహరణ. తల్లిదండ్రులు తమ జీవితంలో ఎన్నో త్యాగాలు చేస్తూ పిల్లలను పెంచారు. ఆకలి ఉండగా వారికొరకు తినలేదు, నిద్ర మరిచారు, చీకటి వీధుల్లో భవిష్యత్తు కోసం కష్టపడ్డారు. కానీ అదే పిల్లలు ఇప్పుడు వృద్ధాప్యంలో తల్లిదండ్రుల్ని చూసుకోవడంలో తడబడుతున్నారు. మారిన సమాజం తగ్గిన బంధాలుఈ రోజుల్లో పిల్లలు పెద్దల్ని ఆదరించడాన్ని 'బాధ్యత'గా కాక 'భారం'గా చూస్తున్న దృశ్యాలు ఎక్కువయ్యాయి. వూరికి వూరే వేరైనా, కుటుంబాల మధ్య ఉన్న అనుబంధాలు గాలిలో కలిసిపోయినట్టు కనిపిస్తున్నాయి. ఉద్యోగం, వలసలు, స్వతంత్ర జీవితం పేరుతో తల్లిదండ్రులను వదిలేసి బయటపడిపోయే పిల్లలు సంఖ్యలో పెరుగుతున్నారు. "నాకు పిల్లలు ఉన్నారంటే భరోసాగా లేదు" అంటున్నారు వృద్ధులెంతోమంది. స్వార్థం పెరిగిందా లేదా పరిస్థితులు మారిపోయాయా? పిల్లలను తప్పుబట్టేముందు ఒకసారి వారి పరిస్థితులను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఉద్యోగ ఒత్తిళ్లు, ఆర్థిక భారం, పెరిగిన ఖర్చులు%ా% ఇవన్నీ పిల్లలపై భయాందోళనలను పెంచుతున్నాయి. కానీ ఇవేవి వృద్ధ తల్లిదండ్రుల బాధను తేలిక చేస్తాయా? "నన్ను చిన్ననాటి నుంచి నడిపించిన తండ్రిని ఇప్పుడు



మంచంపైన ఒంటరిగా ఉంచేయాలంటే గుండె మండిపోతుంది. కానీ ఉద్యోగం, పిల్లల స్కూలు, పెనుగులాటల మధ్య ఆలోచించేందుకు కూడా సమయం లేదు," అంటున్నారు ఒక మధ్యతరగతి ఉద్యోగి. వృద్ధాశ్రమాల పెరుగుదల %-% ఆత్మవిమర్శకు కాలం వచ్చిందా? తెలంగాణ సహా అనేక రాష్ట్రాల్లో వృద్ధాశ్రమాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇది తల్లిదండ్రులకు అవసరమయ్యే మానసిక శాంతి, భద్రత లేకపోవటాన్ని సూచిస్తోంది. ఒక్కోసారి పిల్లల మధ్య విభేదాలు కూడా తల్లిదండ్రుల బాధకు కారణమవుతున్నాయి. "అవసరానికి వచ్చే పిల్లలే%ా% బాధ్యతకి దగ్గరవ్వడం లేదు," అంటున్నారు వృద్ధాప్యంలోకి అడుగుపెడుతున్న పెద్దలు. మారాల్సింది మన మనస్తత్వంతల్లిదండ్రుల్ని గౌరవించడం, చూసుకోవడం మనం ఎవరైనా ముందుగా నేర్చుకోవలసిన నైతిక పాఠం. ఇది న్యాయపరంగా కాక, మనుషుల మధ్య ఉన్న ప్రేమను చాటే జీవమూల్యం. ఇది సమాజానికి అపరాధ బోధ కలిగించాల్సిన విషయం కాదు చైతన్యం కలిగించాల్సిన విషయం. ప్రతి కుటుంబం లోని పిల్లలు తమ తల్లిదండ్రులను ఎలా చూస్తున్నారో ఒక్కసారి ప్రశ్నించుకోవాలి. "పదిమంది పిల్లలను పోషించిన తల్లిదండ్రులు%ా% ఒక్కసారి కూడా 'ఈ భారం ఎందుకు?' అనలేదు. కానీ వారు వృద్ధాప్యంలో అడుగుపెట్టినప్పుడు... పిల్లలిద్దరూ కలసి చూస్తే సరిపోదా?"

# నారాయణపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన.....

## ఎంపీడీవో, మాలోతు శంకర్ నాయక్...

పర్వతగిరి, జూన్ 18(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లో ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ అర్హులైన లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇల్లు ముగ్గులు పోయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా చేపట్టిన నారాయణపురం గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముగ్గులు పోసుకున్నప్పుడు ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. ఇందిరమ్మ గృహములు ప్రభుత్వం నిబంధనల ప్రకారం ముగ్గులు పోసినారు. బెస్మెంట్ లేవలు నిర్మాణం పూర్తి చేసుకున్న వారికీ ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుని బ్యాంకు



ఖాతాలో జమ చేస్తారని,తొందరగా బెస్మెంటల్, స్లాబ్, లెవల్లో పూర్తి చేసిన లబ్ధిదారులకు ప్రతి సోమవారం వారి అకౌంట్ లోకి డబ్బులు వేస్తామని ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ తెలిపారు. లబ్ధిదారులు తొందరగా బెస్మెంట్ వరకు తొందరగా నిర్మాణం చేసుకోవాలని మంజూరు చేసిన లబ్ధిదారులు కూడ తొందరగా ఇండ్లు ముగ్గులు పోసుకొని మెదలు పెట్టాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శేషంజనేయులు , పంచాయతీ సెక్రటరీ సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాలుగోన్నారు.

# రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ,

**రైతు సంక్షేమంలో మరో అడుగు,**
**రైతన్నకి భరోసా కల్పించిన ప్రభుత్వం ,**
**వానాకాలం సాగుకు ముందు రైతులకు పెట్టుబడి భరోసా,**
**హర్షం వ్యక్తం చేస్తోన్న రైతన్నలు,**
**రైతు భరోసా నిధుల విడుదల జిల్లాలో నేటి వరకు 2,14,347 మంది రైతులకు రూ.175.93 కోట్ల పెట్టుబడి సాయం**
**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ జూన్ 18(వుదయం ప్రతినిధి) వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ....... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా సాయంతో జిల్లా రైతాంగానికి వ్యవసాయ సాగుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవడానికి ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని,జిల్లా వ్యాప్తంగా ఉన్న 3 లక్షల 34 వేల 835 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాలో 429, కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వానాకాలం కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో ,2025-26 వానాకాలం సీజన్ కు బుధవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,14,347, మంది రైతుల ఖాతాలలో రూ. 175,93,75,635, కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. రానున్న వారం రోజుల్లో నాగర్ కర్నూలు జిల్లాలో వ్యవసాయ భూమి కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సహాయం క్రింద ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున చెల్లింపు ప్రక్రియలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మిగిలిన రైతులకు ఇంకో వారము రోజులలో నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయటం జరుగుతుందని, కావున ఇంకా బ్యాంకు అకౌంటు ఎటువంటి తప్పులు వున్నా లేదా కొత్తగా పాస్ బుక్ జారి అయినను అవసరమగు పత్రాలను సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను ఈనెల 20వ లోగా సంప్రదించి అందజేయాలని కలెక్టర్ రైతులను కోరారు. కావున రైతులు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా రైతు భరోసా నిధులు జమ చేసే వరకు వేచి వుండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ఈ నిధులు అందించబడటంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా పథకం రైతులకు ఆర్థిక భద్రత కల్పించి వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...

## ఆనందం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు...

## నేరవేరుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కళ...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందం ఉందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎన్ని ఏండ్లుగా ఎదిరి చూస్తున్న వారి కళ నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ తప్పకుండా నెరవేరుతుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# అందాల పోటీలకున్న ప్రాముఖ్యత ఆరుగురి ప్రాణాలకు లేదా.?

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 18(వుదయం ప్రతినిధి) హైదరాబాద్‌లో జరిగిన అందాల పోటీలకు మంథని ఎమ్మెల్యే ఇచ్చిన ప్రాముఖ్యత ఆరుగురు యువకుల ప్రాణాలకు ఇవ్వలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివమనోజ్, తోగరి రక్షిత్, కర్నాల సాగర్ లు గోదావరి లో స్నానానికి వెళ్లి ప్రమాద శాత్తు గల్లంతై మృతి చెందగా వారి దశ దిన కర్మలో పాల్గొన్న ఆయన ఆ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే ఆరుగురు యువకులు గోదావరి లో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఒకవైపు బరాజ్‌లో యువకుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టితే హైదరాబాద్‌లో అందాల పోటీల్లో మంథని ఎమ్మెల్యే పాల్గొన్నారని ఆయన వివరించారు. రెండు రోజుల తర్వాత యువకుల ఇండ్లకు వచ్చి పరామర్శించి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పిస్తామని చెప్పి వెళ్లాడని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదన్నారు. మృతుల కుటుంబాల అవసరాలకు కనీసం రెవెన్యూ అధికారులు సైతం స్పందించలేదని, అక్కడ షామీయానాలు , నీళ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చావులను రాజకీయాలతో ముడిపెట్టి చూసే సంస్కృతి మంథని ఎమ్మెల్యేదని అన్నారు. మృతుల కుటుంబాలకు కేవలం లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, ఇతర రాష్ట్రాల్లో కోటి రూపాయాలు ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలో ఉండి మంత్రి హోదాలో ఉండి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతైనా ఇప్పించవచ్చు కదా అని ఆయన అన్నారు. 50ఏండ్లుగా ఓట్లు వేసి అధికారం, పదవులు ఇప్పించే వారి పిల్లలు మృతి చెందితే శ్రీపాద ట్రస్టు ద్వారానైనా ఐదు లక్షల సాయం చేయవచ్చు కాదా అని ఆయన అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉండి ఉద్యమకారులు చనిపోతే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందించామని ఆయన తెలిపారు. మనసుంటే మార్గముంటదని, మన వాళు అనుకుంటే ఏదైనా చేయవచ్చు కానీ మంథని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాడనే విషయం అర్థం అవుతోందన్నారు. రేపటి పౌరులుగా దేశానికి ఉపయోగపడే ఆరుగురు యువకులు మృతి చెందితే కనీసం సాయం చేసి ఆదుకోవాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం అందించే లక్ష ఎక్స్‌గ్రేషియాను మృతుల కుటుంబాలు తిరస్కరించాలని, మూడేండ్లలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వస్తుందని, వెంటనే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందిస్తామని, ప్రభుత్వం నుంచి రాకపోతే సొంతంగా అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పరామర్శలు చేసి వెళ్లడం కాదు బాధిత కుటుంబాలకు ఓదార్పు కల్పించే విధంగా వ్యవహరించాలని, ఎన్ని కోట్లు ఇచ్చినా పోయిన పిల్లలు తిరిగి రారు కానీ కన్నవారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్, పార్టీ మండల అధ్యక్షుడు కాళేశ్వరం దేవస్థానం మాజీ చేర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు పార్టీ యూత్ సంద్ర రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, తడకల రమేష్, మహిళా నాయకురాలు కేదారి గీత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యధిక శక్తిగా భారత్

**-చట్టసభల్లో 33 శాతం మహిళలకే**
**-సర్వ సమస్యలకు కాంగ్రెస్ నిలయం**
**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్**





నారాయణపేట టౌన్ జూన్ 18(వుదయం ప్రతినిధి) ప్రధాని నరేందర్ మోడీ ఆధ్వర్యంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక శక్తివంతంగా మారుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డు లో గల లక్ష్మీ బాంకెట్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల కంటే నేటి బిజెపి పాలనలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం ప్రతి విషయంలో ఎంతో అభివృద్ధి చెంది 4వ స్థానానికి చేరుకుందని అన్నారు. భారతదేశం 2014 నరేందర్ మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలని లక్ష్యంతో పాలన కొనసాగించారని ఆయన అన్నారు. మోడీ 11 ఏళ్ల పాలనతో చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి చేరే విధంగా బిజెపి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలన అనే అంశంపై మోడీ పాలన నేడు నడుస్తుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి మహిళ రాజకీయంగా ఆర్థికంగా ఎదిగే విధంగా మోడీ ప్రయత్నం చేస్తున్నారని మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ పదవులను అప్పజెప్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ, కొండయ్య, మహిళా నాయకులు నివేదిత రెడ్డి, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్,పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, మాజీ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, కించి శ్రీనివాస్, రఘురామయ్య గౌడ్, పగడాకుల శ్రీనివాస్, రఘువీర్ యాదవ్, రఘురామయ్య గౌడ్, సాయి బన్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు. -సర్వ సమస్యలకు కాంగ్రెస్ నిలయం....దేశంలోని సర్వ సమస్యలకు కాంగ్రెన్ పార్టీ నిలయంగా మారిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ అన్నారు. నరేందర్ మోడీ 11 ఏళ్ల పాలనపై స్థానిక లక్ష్మి బంకేట్ హాల్ లో కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో దేశం సర్వం నాశనం అయ్యిందని, తెలంగాణలో సైతం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో కుటుంబం పార్టీ పాలన కొనసాగించి తెలంగాణలో సైతం భ్రష్టు పట్టించిందన్నారు. నేడు నరేందర్ మోడీ ఆధ్వర్యంలో దేశం వికసిత భారత్ గా ఎదుగుతుందన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో నాడు గుజరాత్ ను ప్రపంచంలోనే రోల్ మోడల్ గా మార్చి నేడు భారత్ ప్రధానిగా అయ్యారని గుర్తు చేశారు. దీనితో భారత్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.

# తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టండి

ఆందోల్, జూన్ 18(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామం నుంచి జానకం పేట గ్రామం వరకు రోడ్డు గుంతల మయంగా మారింది. దుమ్ము, ధూళి నడుమ ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలోనే మరమ్మతులు చేసిన మళ్లీ రోడ్డు శిథిలమై గుంతలమయంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్ బీ అధికారులు తనిఖీలు నిర్వహించి, ధ్వంసమైన రోడ్డును తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# గుమ్మడిదలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

సంగారెడ్డి, జూన్ 18(వుదయం ప్రతినిధి): గుమ్మడిదలలో హానర్ లాబ్స్ సౌజన్యంతో 15. 50 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు, యుజిడీ పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన రాష్ట్ర మంత్రి డాక్టర్. వివేక్ వెంకటస్వామికి

పుష్పగుచ్ఛంఅందజేసి,శుభాకాంక్షలు తెలిపిన...
వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు...



పర్వతగిరి జూన్ 18(ప్రుదయం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు నూతనంగా తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, కార్మిక, ఉపాధి కల్పనల మరియు ఫ్యాక్టరీస్ శాఖమాత్యులుగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా వారికి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ కుమార్ తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ఈనెల 20 నుండి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు

నారాయణపేట టౌన్ జూన్ 18(ప్రుదయం ప్రతినిధి)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మూడవ సంవత్సరం 6వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 20 నుండి ప్రారంభం అవుతున్నాయని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు 6వ సెమిస్టర్ ఈనెల 20 నుండి 25 వరకు,4 వ సెమిస్టర్ 26 జూలై నుండి2 వరకు,2 రెండవ సెమిస్టర్ జూలై 4 నుండి 11 వరకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించి సమయానికి పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు.
ఇట్టి విషయాన్ని విద్యార్థులు గమనించగలరు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

వెల్దండ 18 జూన్ (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని బండోని పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిళ్ళ కృష్ణయ్య బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృష్ణయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ పటిష్టత కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉందని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు బండోని పల్లి గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే అన్నారు శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన తహసీల్దార్ కృష్ణ చైతన్య



కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నూతన తహసిల్దార్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన కృష్ణ చైతన్య బుధవారం కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందచేశారు

### తొలకరి కంటె తొందరగా రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి నిధులు అందించి రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. జూన్ 18ప్రుదయం ప్రతినిధి): బుధవారం రైతు భరోసా పథకం ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 4291 మంది రైతుల ఖాతాల్లో 2.57 కోట్లు జమ అయిన సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల ముఖాల్లో సంతోషం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటె ముందుగానే రైతుల ఖాతల్లో నిధులు జమ చేయడం రైతుల మంచి భవిష్యత్తుకు మచ్చు తునక అన్నారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేస్తాం

మంచిర్యాల, జూన్ 18ప్రుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట మండలంలోని అన్ని గ్రామాలలో సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి. రమేష్ అన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎల్లారం గ్రామానికి మొత్తం 18 ఇల్లు మంజూరు కాగా, అందులో 16 ఇళ్లకు భూమి పూజ చేశామన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

కరీంనగర్, జూన్ 18ప్రుదయం ప్రతినిధి): రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మాల్యాల మల్లేశం గౌడ్ అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. కొన్ని రోజులుగా తాటి చెట్టు ఎక్కుతూ పని చేస్తున్న మల్లేశం, ఎక్కిన సమయంలో అసంతులనం పొందడంతో కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలో ఉన్నవారు గమనించి వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మల్లేశం గౌడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ జూన్ 18(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల తరగతి గదులను తక్షణమే పూర్తి చేయాలి

బి.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శికొంగరి రామకృష్ణ



నాగర్ కర్నూల్ జూన్18(వుదయం ప్రతినిధి) బుధవారం నాడు బి ఎస్ ఎఫ్ ఆద్వర్యంలో విద్యాశాఖ సూపరిటెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ...తిమ్మాజీ పెట్ మండలం లోని గోరిట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల తరగతి గదులు సక్రమంగా లేకపోవడం వల్ల విద్యార్థులుచదువు కోవడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత నాలుగు సంవత్సరాల కిందట నూతన తరగతి గదులు ఏర్పాటు చేస్తామని పాఠశాలను కూలగొట్టి నూతనంగా నిర్మించిన పాఠశాలలో తరగతి గదులు పనులను పూర్తి చేయకుండా,కీటికీలు లేకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడు ఆ వర్షపు నీటికి తడుచుకుంటూ..విద్యార్థులుఇబ్బంది పడుతున్నారని అన్నారు. అదేవిధంగా నేలపైనే కూర్చొని చదువు కుంటున్నారు. అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు అంతా పేద,మధ్యతరగతి ,కూలి పని చేసే వారి పిల్లలే వెళ్తారు. అని అన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే గోరిటలో పెండిగ్ లో వున్న పనులు పూర్తి చేస్తే పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం జరుగుతుంది కాబట్టి చొరవ చూపాలని అన్నారు. అదే విధంగా శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లను కనీసం మైనర్ రీపర్లు అయినా చేయించాలని అన్నారు అనంతరం సూపరిటెంట్ సుజాత మాట్లాడుతూ..తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకు వెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. ఎస్. ఎఫ్ నాయకులు గణేష్,అభిషేక్, బి.ఎస్.పినాయకులు పరుష,మధు,శంకర్ తది తరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆంధ్ర ఇసుక జోరుగా అక్రమ రవాణా.

### కలెక్టర్, టాస్క్ ఫోర్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





సత్తుపల్లి జూన్ 18 (వుదయం ప్రతినిధి) ఆంధ్ర నుండి సత్తుపల్లి వేంసూరు మండలాలకు ఇసుక జోరుగా అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతుంది. ఆంధ్రాలో ఇసుక ధర తక్కువ ఉండటంతో ఆంధ్ర ఇసుక తెలంగాణలో అధిక ధరకు అమ్ముకుని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో ఇదే అదునుగా భావించినా అక్రమార్కులు ఇసుక అక్రమ వ్యాపారానికి తెరలేపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, ప్రభుత్వ లైసెన్స్ ఇసుక ర్యాంపులు ఉన్నప్పటికీ కొంతమంది ఇసుక అక్రమార్కులు దొంగతనంగా ఆంధ్ర నుంచి ఇసుక పెద్ద టిప్పర్లు లారీలతో రాత్రి పగలు ఆంధ్ర బోర్డర్ సమీపంలో ఉన్న వేంసూరు సత్తుపల్లి మండలాల్లో జోరుగా ఇసుక రవాణా దందా సాగుతుందని, టిప్పర్లు లారీలతో అక్రమంగా వచ్చిన ఇసుకను ట్రాక్టర్లతో నింపి అమ్ముకుంటున్నారని. ఇందిరమ్మ ఇండ్ల ఆసరా చేసుకొని అధికారుల కంటపడకుండా అక్రమార్కులు దందా చేస్తున్నారు. అధికారులు నిఘా పెట్టాలని, దీనిపై కలెక్టర్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు బోధించారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. జూన్ 18ప్రుదయం ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా జిల్లాలోని బాచుపల్లి, బౌరంపేట్ లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు నేరుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలెక్టరుకు బదులిస్తూ స్కూల్ లో స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎగుడుదిగుడుగా ఉన్న గ్రౌండును లెవల్ చేయించాలని అడిగారు. విద్యార్థులు అడిగిన అంశాలను తప్పకుండా పూర్తి చేస్తామని కలెక్టరు తెలిపారు. స్కూలుకు అవసరమైన అంశాలతో నివేదిక తయారు చేసి తనకు అందించాలని స్కూలు ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. గతంలోనే అదనపు గదుల కొరకు నివేదిక పంపామని ప్రిన్సిపల్ తెలుపగా మళ్లీ నోటు పెట్టండి అవసరమైన వసతులను కల్పిస్తామని కలెక్టరు తెలిపారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం





మేళ్లచెరువు/హుజూర్ నగర్ జూన్ 18 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మేళ్లచెరువు మండల కేంద్రంలోని ఇరిగెల రామకృష్ణారెడ్డి ఇంటి వద్ద బుధవారం హుజూర్నగర్ నియోజకవర్గ హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూమీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీదనీ, గ్రామ,మండల ,జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు అలాగే క్షేత్ర స్థాయిలో పార్టీకార్యక్రమాలుతీసుకుపోయి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలాలు, గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలనీ, అనుబంధ సంఘాలు, యువజనసంఘాలుబలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవిశెట్టి రామ్మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఇరగెల రామకృష్ణారెడ్డి, కార్యదర్శి మల్లెల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా లకావత్ సైదులు, మల్ రెడ్డి కృష్ణారెడ్డి , రేపాకుల కోటయ్య, జానయ్య, ప్రచార కార్యదర్శి పులిచింతల అంజిరెడ్డి, కోశాధికారి మోర్తాల సీతారెడ్డి, మాదారం మాజీ సర్పంచ్ బాల రాజు, అంతయ్య, పస్యరామిరెడ్డి గుగులోతు శీను తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గుడిశాల రామనాథం



పినపాక నియోజకవర్గం జూన్ 18ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం సీతంపేట గ్రామానికి చెందిన గుండారపు ఆదిలక్ష్మి (90) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణం తో మరణించగా ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయం గా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నెల ఈశ్వరయ్య, గుమ్మల బాబు, గుండారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన 37వ డివిజన్ కార్పొరేటర్



వరంగల్ ఈస్ట్ జూన్ 18 ( వుదయం ప్రతినిధి ) నూతనంగా నిరుపేదల ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రకారం మంజూరు అయినా వారి ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమం తూర్పు కోట ముదిరాజ్ వాడలో స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ ప్రారంభించారు. నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకొనేందుకు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ పథకం అనేక మంది కుటుంబాలలో సంతోషం నింపుతుందని ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా 5లక్షల అందించడం వలన పేదలకు నిల్వ నీడ కోసం సొంతయింటి కల నిరవేరుతుందని ,లబ్ధిదారులు అందరు ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపు ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు దూడయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంగరాబోయిన చందర్, మధు, లత, రాణి, లతో పాటు నాయకులు బెడదా వీరన్న, రాజమల్లు, రాజేష్, బోలెషా, లతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోరకై మేము ఉన్నాము

హుస్నాబాద్ ఎస్ఐ మహేష్



హుస్నాబాద్ జూన్ 18ప్రుదయం ప్రతినిధి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలిప్రజల రక్షణ తో పాటు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సీసీ కెమెరాలను ఏర్పాటుకు పోలీస్ శాఖ సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అనిరాములపల్లి గ్రామ సందర్శనలో హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శిస్తూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు, ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని ఇవి 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో తో పాటు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని అన్నారు, గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు,యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, ఈ సందర్భంగా తెలిపారు,ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు,ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు, గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు, గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు,ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు, ప్రజల ధన ప్రాణ ఇతర రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా సదస్సు.



పరకాల జూన్ 18 (వుదయం ప్రతి నిధి): హన్మకొండ జిల్లా పరకాల పట్టణం లోని ఎఫ్.జె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కళాకారుల సంఘం వరంగల్ హన్మకొండ భూపాలపల్లి జిల్లాల కళాకారుల జిల్లా సదస్సు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ పల్లెల్లో ఆటలకు, పాటలకు విడదీయలేని బంధం ఉన్నదని ఇక్కడి కళలు ప్రజా కళలు పాటలు, గేయాలు,కథలు మొదలైన సారస్వతము అనేక కళా రూపాల్లో వైభవాన్ని పల్లె ప్రజల నాలుక మీద నాట్యమాడుతాయని అవే జానపద కళలు అని ఇవి తెలంగాణ ప్రజల కళారుచికి చక్కని నిదర్శనాలుగా నిలుస్తాయని పల్లె ప్రకృతి రమణీయత శ్రమ సౌందర్యం తోటివారిపట్ల ఆప్యాయతను కనబరచడం ప్రకృతిని ప్రేమించడం జానపదాల్లో అంతర్లీన అంశాలు అని హంగు, ఆర్భాటం లేకుండా సులువైన చిన్న చిన్న పదాలతో లోతైన అర్థం తెలియజెప్పడమే జానపద గొప్పదనం అని భిన్నత్వం నెలకొన్న భారతావనిలో భిన్న కళారూపాలు ప్రదర్శితమవుతూ వినోదాన్ని మానసిక ప్రశాంతతను చేకూర్చుతాయని అయితే ఇవి క్రమేపీ అంతరించిపోతూ అవసానదశకు చేరుకుంటున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపైన ఉందని శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ,ప్రధాన కార్యదర్శి ఉందేకోటి కవిత,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిమ్మల రాజు, దయాకర్,పూర్ణయ్య,సీనియర్ కళాకారులు బండి సమ్మయ్య, భూక్య శ్రీనివాస్,బర్ల గట్టయ్య, నల్ల ధర్మారెడ్డి,ఉడుత మల్లయ్య, కోగిల రవి (డబ్బాల్) సాద సాంబయ్య,హనుమంత రావు,గడ్డం మూగయ్య అలువాల రాజేందర్,పైళ్ల సమ్మయ్య,తాడేం సమ్మక్క,మాటేటి రజిత,జన్ను రజిత,పంగ భాగ్యలత,కోరుకంటి వనమాల తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థల వ్యాపారం

**మున్సిపల్ కమిషనర్ దశరథ్ కి వినతిపత్రం అందజేసిన పి డి ఎస్ యు.జిల్లా అధ్యక్షులు హాలింపాష**



గద్వాల జూన్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు.జిల్లా అధ్యక్షులు హాలింపాష ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్ కి వినతిపత్రం అందజేశారు. పి డి ఎస్ యు.జిల్లా అధ్యక్షులు హాలింపాష మాట్లాడుతూ గద్వాల మునిసిపాలిటీ కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు బుక్స్ బ్యాగులు యూనిఫామ్ అక్రమంగా విక్రయాలు విద్యా వ్యాపారం అరికట్టాలని కోరారు. ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా షట్టర్ లో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు అందిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యంపై చట్టప్రకారమైన చర్యలు తీసుకుని షాపును వెంటనే సీజ్ చేయాలనీ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్, లేకుండా ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబద్దనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా బుక్స్, యూనిఫామ్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని బయట సెంటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, నవీద్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే వాహనాల ఇష్టారాజ్యంగా పార్కింగ్



లక్షెట్టిపేట, జూన్ 18 (వుదయం ప్రతినిధి): పట్టణంలో వాహనదారులు ఇష్టారాజ్యంగా వాహనాలు పార్కింగ్ చేస్తుం డడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఆయా కార్యాలయాలకు, బ్యాంకులకు పనుల కోసం ఎక్కువగా వస్తుం టారు. ద్విచక్ర వాహనాలు, కార్లు అడ్డదిడ్డంగా పార్కిం గ్ చేస్తుండడంతో రాకపోకలకు ఆటంకం కలుగు తుంది. ముఖ్యంగా బ్యాంకుల వద్ద ఈ సమస్య ఎక్కువగా ఉంది. బ్యాంకుల దగ్గర పార్కింగ్ సదుపాయం లేక వాహనాలను రోడ్లపైనే పెట్టుకో వాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య జఠిలమైంది. స్టేట్‌బ్యాంకు, యూనియన్ బ్యాంకు వద్ద నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు, కార్లు అడ్డంగా నిలపడంతో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి వైపు వెళ్ళే అంబులెన్స్ లు, పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. బ్యాంకుల వద్ద పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుండడంతో ఇబ్బందికరంగా మారుతుంది. దీంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయని వాహనదారు, పాదాచారులు భయపడుతున్నారు.రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయకుండా పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన స్టేట్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వాసే



అలంపూర్ జూన్ 18 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను డబ్బ్యా ఎచ్ ఓ.సి వి ఎచ్ ఓ. డాక్టర్ అబ్దుల్ వాసే, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్య కిరణమై బుధవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. నెలనెలా జరుగుతున్న ఫాలో మరియు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ లో ఎంతవరకు పూర్తి చేశారు అనే కోణంలో పరిశీలించారు. షుగర్ వారికి శాంపుల్ నందు హెచ్బిఏ1సి, ఎల్ ఎఫ్ టి, ఆర్ ఎఫ్ టి, పరీక్షలు చేపించాలని తెలిపారు. ఫాలో అప్ అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అబ్నార్మల్ ఉన్నవారిని జిల్లా ఎన్సీ డి క్లినిక్ కు పంపారని సూచించారు. అదేవిధంగా ఆఫ్లైన్ స్క్రీనింగ్ నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాధిక, జిల్లా ఎన్ సి డి. సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, డబ్ల్యూహెచ్వో, ఎస్ టి ఎస్ రమేష్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఎంపీహెచ్వో శేఖర్, సూపర్వైజర్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ ధనలక్ష్మి ఇతర ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**మెరుగైన వసతులు కల్పించాలని కోరిన 38 డివిజన్ కార్పొరేటర్ ఉమా దామోదర్ యాదవ్**



వరంగల్ ఈస్ట్ జూన్ 18 ( వుదయం ప్రతినిధి )

ఖిలా వరంగల్ లోని మధ్య కోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సందర్శించినారు, ఈ సందర్భంగా అక్కడ కావాల్సిన అకామిడేషన్, మౌలిక వసతులు మొదలగు కావలసిన సౌకర్యాల గురించి దగ్గరుండి వివరించిన స్థానిక 38 డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,స్థానికులు పాల్గొన్నారు

# సిఐ నాగరాజు రెడ్డి చేతుల మీదుగా భోజనం ప్లేట్లు వాటర్ గ్లాసులు పంపిణీ



అశ్వరావుపేట, జూన్ 18వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట మండలం నందిపాడు గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ లో ని పిల్లలకు 120 కంచాలు 120 గ్లాసులు భోజనం ప్లేట్స్ వాటర్ గ్లాసులు మరియు నోట్ బుక్స్ పెన్నులు బట్టలు బిస్కెట్స్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పింగళి నాగరాజు రెడ్డి, సి ఎ, చేతుల మీదగా వాసవి క్లబ్ జోన్ చైర్పర్సన్ శీమకుర్తి సుబ్బారావు అమ్మ వారి నాన్న జ్ఞాపకార్థం స్కూల్ పిల్లలందరికీ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బాలగంగాధర్ స్కూల్ టీచర్ కృష్ణారావు మాస్టర్, కారం వీరస్వామి, శీమకుర్తి ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు సిఐ పిల్లలకు దగ్గరుండి ఏ విధంగా ఉంది పరిశీలన చేసి పిల్లలకి ఫుడ్ మంచిగా ఉందా లేదా ఆయాలని అడిగి తెలుసుకొని ఫుడ్ చెక్ చేసినారు మంచిగా పిల్లలకు ఆహారం పెట్టండి చూసుకోండి అని స్కూల్ టీచర్స్ కి తెలియపరిచినారు స్కూల్ మొత్తం పరిశుభ్రత గా ఉండాలి దోమలు అటువంటి రాకుండా చూసుకోండి అని స్కూలు మొత్తం ప్రాంగణం మొత్తం తిరిగి చెకింగ్ చేయడం జరిగింది

# సమస్యల పరిష్కారానికి చర్యలు

**భీష్మ రాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ జూన్ 18(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను విద్యాలయ ప్రిన్సిపల్ ఉమాయ్ అస్ర రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. అంతకుముందు ప్రిన్సిపల్, అధ్యాపకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో సత్కరించి,
జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మణిమాల, రమేష్ గౌడ్, రామాంజనేయులు, ప్రసాద్, చంద్రశేఖర్, రామన్ గౌడ్, రాజ్ కుమార్, అఖిల్, సంతోష్, నరేష్, కురుమూర్తి, రామకృష్ణ, సవిత, సీమ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, సిబ్బందితో పాటు వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్**



నారాయణపేట టౌన్ జూన్ 18(వుదయం ప్రతినిధి) సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సింగారం దగ్గర నిర్మిస్తున్న ఐడిఓసి (సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం)పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వివిధ గదులు, వాటిలో కొనసాగుతున్న పనులు ఎప్పటిలో గా పూర్తవుతాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఎస్ఐ జి.అనూష



జన్నారం, జూన్ 18(వుదయం విలేఖరి) ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించి డ్రైవింగ్ చేయాలని జన్నారం ఎస్సై జి.అనూష పేర్కొన్నారు.బుధవారం రోజున ఆమె మండలంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులను పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ లను ఎస్ ఐ పరిశీలించారు.ముఖ్యంగా ప్రమాదాలు జరిగే సమయంలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టీ వంటి సౌకర్యాలు తప్పకుండా ఉంచుకోవాలని, విద్యార్థులను సీట్లకు మించి తరలించరాదని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యాలు నైపుణ్య%శీ% గల డ్రైవర్లను నియమించుకోవాలని,సెల్ ఫోన్ లో మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ఆ డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల వితరణ



నాగర్ కర్నూల్ జూన్ 18(వుదయం ప్రతినిధి)లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో పన్నెండు వేల విలువ గల నాలుగు సిమెంట్ బెంచీలు వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ మన నాగర్ కర్నూల్ పట్టణమునకు అతి సమీపంలో ఎంతో ప్రతిష్ట కలిగిన ఇటువంటి పురాతన ఆలయం ఉండడం మన అదృష్టం అని, ఆలయంలో ఎటువంటి వస్తువు ఇచ్చినా భగవంతుడు మనకు ఇచ్చిన అవకాశం అని, అది సద్వినియోగ పరచుకుంటామని అందుకోసమే ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం కమిటీ సభ్యుల కోరిక మేరకు సిమెంట్ బెంచీలు వితరణ చేశామని, ఇంకా ఏవైనా ఇతరఅవసరాలు ఉంటే సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ గవర్నర్ రాధా కృష్ణ తో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి, కార్యదర్శి వాస లక్ష్మి, కాబినెట్ సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, ప్రేమాకుమార్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఇందుమతి సభ్యులు నరేందర్ రెడ్డి, లక్ష్మి, స్వరూప గంధం ప్రసాద్, అర్చకులు రంగా చార్యులు, వినోద్ లు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనులను పరిశీలిస్తున్న ఎస్పీ

వేములవాడ, జూన్ 18వుదయం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో దేవాలయ రహదారి విస్తరణ పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గిత్, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తును అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్పీ అనంతరం అధికారులు, సిబ్బందికి పనులు సజావుగా జరగాలని, భద్రతా చర్యలు కట్టుబడాలని పలు సూచనలు చేశారు. ఈ చర్యలతో పనులు సక్రమంగా పూర్తవుతాయని తెలిపారు.

# అలరించిన చిరుతల రామాయణం



నాగర్ కర్నూల్ జూన్ 18(వుదయం ప్రతినిధి)గ్రామ కళాకరుల ఆధ్వర్యంలో చిరుతల రామాయణ నాటకం అలరించిందని కేసరి కళా వేదిక అద్యక్షులు తగిలి వెంకటపతి అన్నారు.తెలకపల్లి మండలం బొప్పల్లి గ్రామంలో సోమవారం రాత్రి గ్రామ పెద్దలు యువకుల సహాయ సహకారంతో బొప్పల్లి గ్రామ కళాకారులు మాస్టర్ పరశురాం మరియు లింగస్వామి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన నాటకం ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు.నిర్వాహకుల ఆహ్వానం మేరకుఅదే గ్రామానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారులు తగిలి వెంకటపతి మాట్లాడుతూ అంతరించిపోతున్న మన సాంప్రదాయ కలలను కాపాడుటం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అని వివిధ నాటక సమాజాల ద్వారా సమాజంలో నీతి, న్యాయం, ధర్మాలను విరివిగా ప్రచారం చేశాయని, టీవీలు సామాజిక మాధ్యమాల కాలంలో కూడ ఇంకా గ్రామాలలో రామాయణం నాటకం ద్వారా ప్రజా కళలకు ఆధరణ తగ్గలేదని కళా సంస్కృతి ఉన్నదని,తెలుగు నాటకరంగం చాలా గొప్ప చరిత్రను కలిగి ఉందని
నాటక కళలను కాపాడుకోవాలనీ పిలుపిచ్చారు. వారి సొంత గ్రామస్తులైన కళాకారులను గౌరవించి అభినందించారు.

# ఆ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అందరికీ ఆదర్శం

ములుగు, జూన్ 18వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ ఆదర్శ పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుధారాణి అందరికీ ఆదర్శంగా నిలిచారు. తమ పిల్లలు సుమతీశ్, సంవిదలను తాను పనిచేస్తున్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలోనే 9, 7వ తరగతుల్లో చేర్పించారు. బుధవారం ఈ సందర్భంగా మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ మందపల్లి కృష్ణ, తోటి ఉపాధ్యాయులు సుధారాణిని అభినందించారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా స్వచ్ఛత డ్రాయింగ్ కాంపిటీషన్...

**100 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యం అవగాహన డ్రాయింగ్ కాంపిటీషన్...**

కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) మునిసిపల్ కమీషనర్ ఏ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు స్వచ్చత కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్లూరు రోడ్డు లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తడి పొడి చెత్త వేరు చేసే విధానాన్ని వివరించి డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు ఇందులో 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు వేసిన డ్రాయింగ్స్ స్వచ్ఛతకు అద్దం పట్టేలా ఉన్నాయి ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చునని విద్యార్థులు తెలిపా ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వర్క్ ఇన్స్పెక్టర్ గౌతమ్ లింగమూర్తి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# బిజెపి సంకల్ప సభ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహులు



అలంపూర్ జూన్ 18 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం దినదిన అభివృద్ధి జరుగుతుందంటే అందుకు ప్రధాన కారణం మన ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మంచి పాలన అందిస్తుండడం వల్ల దేశం దినదినాభివృద్ధి జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ఈ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఈ భారత దేశంలో 18 వేల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేక చీకటిలో అంధకారంలో ఉన్నటు వంటి గ్రామాలకు 2014లో మొదటిసారిగా ప్రధానమంత్రి అయిన ఆరు నెలల లోపే ఆ 18 వేల మారుమూల గ్రామాలకు విద్యుత్ కలెక్షన్ లు ఇచ్చారు. అదేవిధంగా ఎన్నో శతాబ్దాలకు సంబంధించినటువంటి రామ మందిరం నిర్మాణం, 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్, ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, ప్రతి గ్రామపంచాయతీ సర్పంచులకు నేరుగా బడ్జెట్ వేసిన ఘనత నరేంద్ర మోడీ దే అని అన్నారు. అదేవిధంగా ఈరోజు ప్రపంచంలోనే అతి భయంకరమైన కరోనా వ్యాధి కరోనా సమయంలో కూడా ప్రపంచానికి వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మన భారతదేశానిది అని తెలిపారు. ఈరోజు ప్రతి పేద బిడ్డ వర్షాకాలంలో ఇబ్బంది కలగకూడదని మూడు మాసాలకు సరిపోయే సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేశారు. ఇలా ఎన్నో చెప్పుకుంటూ పోతే గత 60 ఏళ్లలో అభివృద్ధి జరగని భారతదేశం ఈరోజు ప్రపంచ దేశాలలో అగ్ర దేశాలకు దీటుగా మన భారతదేశం దినదినాభివృద్ధి జరుగుతు న్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గిద్దన్న, వెంకటాపురం మహేష్, సిందనూరు గోపాల్, టి నరసింహులు, వెంకటేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ మున్నూరు కాపు సంఘానికి 10 లక్షల ప్రొసీడింగ్ అందజేత...

**మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ**




కోరుట్ల జూన్ 18 (వుదయం ప్రతినిధి) రాజ్యసభ సభ్యులు ఓద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక నిధుల నుండి మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామ మున్నూరు కాపు సంఘానికి పది లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాలను బుధవారం జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ చేతుల మీదుగా ఆత్మకుర్ మున్నూరు కాపు సంఘ నేతలకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్పల్లి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జంగిలి సునీత వెంకట్ ప్రత్యేక దృష్టి సారించి రాజ్యసభ సభ్యులు ఓద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక నిధుల నుండి ఆత్మకూర్ మున్నూరు కాపు సంఘానికి 10 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని మంజూరు చేయించగా అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని బుధవారం మున్నూరు కాపు సంఘ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు అనంతరం ఆత్మకూరు మున్నూరు కాపు సంఘ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఓద్దిరాజు రవిచంద్ర డాక్టర్ జంగిలి సునీత వెంకట్ సత్యనారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ జగిత్యాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు విజయ పటేల్ తిరుపతి సాగర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పౌర హక్కుల సంఘం నాయకులు ముందస్తు అరెస్ట్

**ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్**






అలంపూర్ జూన్ 18 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామానికి వెళుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య, వెంకటేష్, లక్ష్మి నారాయణ లను ఎర్రవల్లి చౌరస్తాలో ముందస్తు అరెస్ట్ చేసి ఇటిక్యాల పోలీసు స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

# జీసీసీ మేనేజర్ గా ఏం.రాజ్ కుమార్



జన్నారం,జూన్ 18(వుదయం విలేకరి) జన్నారం జీసీసీ ఇన్చార్జి మేనేజరుగా ఎం.రాజ్ కుమార్ ను నియమిస్తూ ఉట్నూర్ ఐటీడీఏ పిఒ కుష్బూ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.కాగా బుధవారం రోజున మధ్యాహ్నం జన్నారం మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన రాజ్ కుమార్ జన్నారం జిసిసి ఇన్చార్జ్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా మండలానికి చెందిన రాజ్ కుమార్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం కాంగ్రెస్ పార్టీకి ఉందా.

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని ఎక్కడికి అక్కడె నిలదీయాలి.**

**మరలా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే పరిస్థితి వస్తుంది ప్రజలు రైతులు జాగ్రత్త.**

**18 నెలల గ్రామాలలో పరిపాలన అస్తవ్యస్తం.**

**కొనుగోలు కేంద్రాలతో రైతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు దోచుకున్నారు.**

**బిఆర్ఎస్ ఆయాంలో రాష్ట్రస్థాయిలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపాము.**

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో సున్నా స్థాయికి చేరింది.**

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి.**

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**







ఖానాపురం జూన్ 18(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ప్రజలకు మాయ మాటలు చెప్పి ఆరు గ్యారెంటీలు 420 హామీలతో మోసం చేసిన ముఖ్యమంత్రికి స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపల్ ఎన్నికలు పెట్టే దమ్ము ధైర్యం సత్తా కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి ఉందా అని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని రెడ్డి పెద్దా రంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ పథకాలు ఇస్తామంటూ ప్రభుత్వం హడావుడి చేయడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న గ్రామాలలోని పాలన సక్రమంగా నడవక అభివృద్ధి కుటుపడుతున్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వనికి అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజలను రైతులను ఇంకా ఎన్నిసార్లు మోసం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల కోసమేన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇస్తున్నామని మరల రైతులను ప్రజలు మోసం చేస్తున్నారని రైతులకు ప్రజలకు తెలుపుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రతి రైతు ఎకరాకు ప్రభుత్వం 25వేలు భాకి పడిందని గుర్తు చేస్తూ, రైతులకు బాకీ పడ్డ మొత్తం రైతు భరోసా డబ్బులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించి సత్తా చాటుకోవాలని తెలుపుతూ,ఆంక్షలు లేకుండా రైతు భరోసా తోపాటు ఇతర సంక్షేమ పథకాలు ప్రజలకు అందచేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనె నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా అభివృద్ధి చేశానని తెలుపుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాయంలో నియోజకవర్గ ఎమ్మెల్యేకు అవగాహన లేకపోవడంతో నియోజకవర్గ%శీ% అభివృద్ధిలో జీరో స్థాయికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, నియోజకవర్గంలోని పాకాల-రామప్ప ప్రాజెక్ట్, జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాల చరిత్రలో నిలిచిపోయే విధంగా చేశామని తెలుపుతూ వీటితోపాటు పల్లె దావఖానాలు, గోదాములు, బీటీ రోడ్లు సిసి రోడ్లతో శాశ్వత ప్రాతిపాదికన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలుపుతూ, గత ప్రభుత్వం హయాంలో మంజూరైన బ్రిడ్జిలు, బీటీ రోడ్లు, చెక్ డ్యాములను కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు అట్టి పనులను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారని ఎద్దేవా చేశారు. అలాగే మండలంలోని అర్హతలేని కాంగ్రెస్ పార్టీ నాయకుల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయించుకోని కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను దోచుకున్నారని తెలుపుతూ, మండలంలోని పలు గ్రామాలలోని అకాల వర్షంతో రైతుల పంట పొలాలకు అపార నష్టం వాటిల్తే నియోజకవర్గ ఎమ్మెల్యేగాన్ని నాయకులుగాని కనీసం రైతుల పంట పొలాలను పరిశీలించిన దాఖలాలు లేవని తెలుపుతూ ఓట్ల కోసం హడావిడి చేయడం సిగ్గుచేటన్నారు, వచ్చే స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని తెలుపుతూ వచ్చే స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలలో అధిక స్థానాలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని ప్రజలకు రైతులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇంచార్జ గూగులోత్ రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ క్లస్టర్ బాధ్యులు సొసైటీ పర్సన్ నెంబర్లు నాయకులు కిషన్ రావు, ఉపేందర్ రెడ్డి, శ్రీను, సునీత, లక్ష్మణ్, అశోక్, రాజు, కుమార్, సాంబయ్య, మస్తాన్, మౌలానా, బాలునాయక్, తిరుపతిరెడ్డి, అశోక్ యాదవ్, రమేష్, రాము, సుధాకర్, కర్ణాకర్, సమ్మయ్య, కర్ణాకర్ రావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నెల 20వ తేదీ వరకు నమోదు చేసుకున్న ప్రతి రైతుకు భరోసా అందజేస్తాం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 18(వుదయం ప్రతినిధి) నెల 20వ తేదీ వరకు నమోదు చేసుకున్న ప్రతి రైతుకు భరోసా అందజేస్తాం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జిల్లాలో ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని తెలిపారు పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసా ను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు ఈ నెల 20వ తేదీ వరకు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రైతు భరోసా అందజేస్తామని ఆయన తెలిపారు వానకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయని అన్నారు జూన్ 18, 2025 నాటికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వానకాలం – 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 282 గ్రామాల నుంచి 1,24,397 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 143,99,06,145 రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 114,50,67,074 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 90,837 మంది రైతులకు 72,30,42,624 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

# క్యాన్సర్ ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

నాంపల్లి, జూన్ 18(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ కోఠిలోని ఐఎంఏ హాల్‌లో బుధవారం ఎం. ఎన్. జే ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం జరిగింది. డైరెక్టర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎం. ఎన్. జే ఆసుపత్రి నిరుపేదలకు ఉచిత క్యాన్సర్ చికిత్స అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, రోబోటిక్ సర్జరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల

ముషీరాబాద్, జూన్ 18(వుదయం ప్రతినిధి): గాంధీ భవన్‌లో జరుగుతున్న మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డా. కల్వ సుజాత గుప్తా పాల్గొనడంతో కొనసాగింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలు, స్థానికుల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు.

# ఈనెల 30న యాదవుల ఆత్మగౌరవ సభకు.యాదవ బిడ్డలంతా భారీగా తరలిరావాలి.

**బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు**
**డి రాజారాం యాదవ్.**



నర్సంపేట జూన్ 18(వుదయం ప్రతినిధి): నర్సంపేట మాదన్నపేట రోడ్డులో యాదవ సంఘం కార్యాలయంలో యాదవ సంఘాల జాక్ నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు బీసీ ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినారు. సభ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుకుంటూనే బీసీలకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడంగి గోవర్ధన్ యాదవ్, తెలంగాణ యాదవ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బనుక సిద్దిరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈనెల 30న హైదరాబాదులో జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజారాం యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పెద్దలు తక్షణమే స్పందించి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో అలోచించి యాదవ కులానికి మంత్రి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, మేకల కృష్ణ యాదవ్, సిద్దిరాజు యాదవ్, ఆబోతు రాజు యాదవ్, కొమ్మనబోయిన వేణు యాదవ్, ఆబోతు అశోక్ యాదవ్, గజ్జి కొమురెల్లి యాదవ్, లింగన్న యాదవ్ ఆబోతు రాజ్ కుమార్ యాదవ్, బూడిద ముఖేష్ యాదవ్, బండి పర్వతాలు యాదవ్,సతీష్ యాదవ్, రాజు యాదవ్, బీరం శ్రీకాంత్ యాదవ్, అక్షయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





నిజాంసాగర్, జూన్ 18 (వుదయం ప్రతినిధి): నిజం సాగర్ మండలంలోని ఎల్లారెడ్డి – కామారెడ్డి ప్రధాన రహదారిపై హెచ్ పి గ్యాస్ కార్యాలయం సమీపం లో మంగళవారం హాసన్ పల్లి గ్రామానికి చెందిన గంజి అంజయ్య(25) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డి నుండి తన స్వగ్రామం హాసన్ పల్లి కి వస్తుండగా తాడువాయి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి కారుతో వేగంగా వచ్చి ఢీకొనడంతో అంజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ గంగాధర్ పేర్కొన్నారు. యుక్త వయసులో అంజయ్య మృతి చెందడం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేటితో ముగియనున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



జన్నారం, జూన్ 18(వుదయం విలేకరి) భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 19వ తేది తో ముగియనున్నట్లు జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు.బుధవారం రోజున మండలంలోని బాదంపల్లి గ్రామంలో భూభారతి సదస్సును నిర్వహించారు.గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల సమస్యల వరిష్కరించడం కోనవే భూభారతి నిర్వహించిందని మండలంలోని ఇంకా ఎవరైనా రైతులు తమ వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యలను ఉంటే గురువారంలోగా మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్జీలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కి భూమి పూజ



ధన్వాడ మండల కేంద్రం పరిధిలోని రామకృష్ణయ్య పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు మాజీ ఉప సర్పంచ్ ఎస్ దామోదర్ రెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమూల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు పేట ఎంఎల్ఏ డాక్టర్ చిట్టెం వర్ణిక రెడ్డి పిలుపుమేరకు భూమి పూజ నిర్వహించారు పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు అరులైన ప్రతినిధి పేదలకు ఇల్లు కచ్చితంగా వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలి – జీఎంఆర్



సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు నియోజకవర్గం జూన్ 18వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీలో గల శ్రీశ్రీశ్రీ హనుమాన్ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని కోరారు. హాజరైన సీనియర్ నాయకులు ఈర్ల శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు.

### ఎం జె బి గురుకుల సమస్యల పరిష్కారం కోరుతూ బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం ఇచ్చిన టీఎస్ యుటిఎఫ్,ఎం జె పి



మధిర జూన్ 18 (వుదయం ప్రతినిధి) మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యలపై ఈరోజు మధిర విచ్చేసిన బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మధిర డివిజన్ పక్షాన ఎం జె బి వింగ్ రాష్ట్ర కార్యదర్శి దామాల సురేష్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, హాలో జి రామకృష్ణల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగినది.గురుకుల ఉపాధ్యాయులకు ప్యారిటీ స్కేల్స్ ఇవ్వాలని, గెజిటెడ్ హెూదా కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, 101 హెడ్ కింద వేతనాలు ఇవ్వాలని, టీఎస్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు వినతి పత్రం ద్వారా కోరారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం అందించిన వారిలో మధిర మండల యూటీఎఫ్ అధ్యక్షులు బి నాగరాజు,ఎం జె బి బాద్యులు కాకి రాజు, నీలాల కృష్ణారావు,తాటికొండ శ్రీనివాస్ లు ఉన్నారు.

## 12వ సంవత్సరంలో అడుగు పెట్టబోతున్న జయశంకర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తల్లి నందిన్నెరాధ మహాదేవ్

(గద్వాల జూన్ 18 వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలానికి చెందిన నందిన్నె గ్రామానికి చెందిన కుర్వ మహాదేవ్ రాధా దంపతుల రెండవ ముద్దుల గారాల కుమారునీ పుట్టినరోజు సందర్భంగా జయశంకర్ 11సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సుఖశాంతులను ప్రసాదించాలని ఆభగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక 12వ సంవత్సరంలో అడుగు పెట్టిన జయశంకర్ కి శుభాకాంక్షలు తెలియచేసిన తల్లి తండ్రి అవ్వ కుర్వ జములమ్మ అన్నయ్యలు జగన్,సుశాంత్ జీత్తు చెల్లెలు జున్ను చిక్కి తదితరులు తెలియజేశారు.



## బూర్గంపహాడ్ రహదారి తీరు చూడండి సార్...

**ఆదమరిసి వాహనం నడిపితే ప్రమాదం తప్పదు...**




పినపాక నియోజకవర్గం జూన్ 18వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సంజీవరెడ్డి పాలెం గ్రామ ప్రధాన రహదారిపై అత్యంత ప్రమాదకర గుంత నడిరోడ్డుపై ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది.వివిధ ప్రభుత్వ కార్యాలయులు బూర్గంపాడులో ఉండటంతో ప్రజలు నిత్యం అటు వెళ్లేక తప్పదు అంతేకాకుండా భద్రాచల పుణ్యక్షేత్రానికి నిత్యం అటువైపుగా ప్రజలు ప్రయాణిస్తూనేఉంటారు. ఆదమరిసి వాహనం నడిపితే ప్రమాదం తప్పదు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా ఈ గుంత మారింది. వర్షం వస్తే ఈ గుంత కానరాక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే తప్ప ఈ గుంతలు పూడ్చే అధికారులు లేరు. బూర్గంపాడుకి ఒక్క కిలోమీటర్దూరంలో ఉన్న సంజీవరెడ్డిపాలెం ప్రమాదకర గుంతను సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రాణ నష్టం జరగకముందే మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి ఏట రెండు లేదా మూడుసార్లు రహదారి మరమ్మత్తులు జరుగుతున్నప్పటికీ నామమాత్రపు మరమ్మతులతో చేతులు దులుపుకొని కాసులు కురిపించుకుంటున్న కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నామమాత్రపు మరమ్మత్తులతో చేతుల దులుపుకుంటున్న వైనం. కాంట్రాక్టర్లకు ఆదాయ వనరుగా బుర్గంపాడు ప్రధాన రహదారి మారిందని ప్రజలు బహిరంగంగా గుసగుసలాడుతున్నారు. శ్రీరామనవమికి ఒకసారి మరమ్మత్తులు, ముక్కోటి మరోసారి ఇలా ప్రతి ఏట రెండు మూడు సార్లు మరమ్మత్తులు చేసి జేబులు నింపుకుంటున్న కాంట్రాక్టర్లు. రాబోయే రోజుల్లో అధిక వర్షాల దృష్ట్యా గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున అధికారులు చొరవ తీసుకొని ప్రధాన రహదారులపై ప్రమాదకర గుంతలకు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**– కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్**



మేడిపల్లి జూన్ 18వుదయం ప్రతినిధి): పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని మాజీ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బుధవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ పార్వతి నగర్ కాలనీ లోని తమ కార్యాలయం లో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కుర్ర. శాలిని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.... రాష్ట్రం లోని ప్రతి ఆడపడుచు కి పెళ్లి కానుకగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తూ.... వారికి ఆసరాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రతి తెలుగింటి ఆడపడుచుకు సిఎం రేవంత్ రెడ్డి పెద్దన్న లాగా వారికి అన్ని రంగాలలో అగ్రగామీ చేయడమే లక్ష్యంగా పనులు చేస్తున్నారని అన్నారు.అనంతరం లబ్ధిధారులు అనుముల రాణి, మారాతి అంజమ్మ, కంచర్ల నర్సమ్మ, సంధి కవిత లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్ దిబ్బి శ్రీను, కందగట్ల గణేష్ నేత,మురళి,జంగారెడ్డి,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సిసి రోడ్లు, యూజీడి పనులకు శంకుస్థాపన



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మండలం,పోచారం జూన్ 18వుదయం ప్రతినిధి): ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పాత్రికేయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం జీఎంఆర్ మోడల్ జర్నలిస్ట్ కాలనీ లో 50 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం రెండు సంవత్సరాల క్రితం వందమంది జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయా కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు 60 లక్షల రూపాయల సొంత నిధులతో ఆరోగ్య భీమాను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకుని వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, జంగారెడ్డి, రామచందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

ఎల్లారెడ్డి, జూన్ 18వుదయం ప్రతినిధి): ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశానుసారం, కాంహార్స్ పార్టీ గ్రామ నేతలు వారి ఇండ్లకు బుధవారం ఉదయం వెళ్లి పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రామా గౌడ్, మొగులగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో కోఆపరేటివ్ శిక్షణ కేంద్రం

కామారెడ్డి,జూన్ 18వుదయం ప్రతినిధి): నిజామాబాద్ లో నూతన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపిందని యూనియన్ కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కోపరేటివ్ సెక్రటరీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో నిజామాబాద్ లో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. శిక్షణ తరగతులు నిజామాబాద్ లోనే ఇస్తామన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

జయశంకర్ భూపాలపల్లి జూన్ 18(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందియాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు బుధవారం మహాదేవపూర్ మండలంలో పర్యటించిన ఆయన మండలంలోని ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ల బండి నాగరాజు ఇటీవల మృతి చెందడంతో మృతుని కుటుంబానికి పరామర్శించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందేవని అన్నారు నేను ఎమ్మెల్యేగా మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ గా కొనసాగే సమయంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అదే విధంగా కృషి చేస్తూ మహాదేవపూర్ దవాఖానాలో అధిక సంఖ్యలో గర్భిణీలు డెలివరీ అయ్యే అవకాశం ఉండేదని ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చిన్న అనారోగ్య సమస్యతో ఆసుపత్రి కి వెళ్లిన వంద పడకల ఆస్పత్రికి రెఫర్ చేయడం తప్ప చికిత్స అందించడం లేదని ఆరోపణలు వెలువవేత్తుతున్నాయని అన్నారు మహాదేవపూర్ ఆస్పత్రికి చికిత్స కోసం వెళ్ళిన నాగరాజు మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమో వైద్యుల నిర్లక్ష్యమో ప్రభుత్వ పాలకులు ఆలోచించాలని ప్రభుత్వంతోపాటు పాలకులు బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.



## సమస్యలు తెలుసుకోవడానికి పరిష్కార వేదిక



లక్షెట్టిపేట, జూన్ 18 (వుదయం ప్రతినిధి ): సమస్యలు తెలుసుకోవడానికి ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ (సీజీఆర్ఎఫ్) ఇ. నారాయణ అన్నారు. బుధవారం స్థానిక సబ్స్టేషన్లో దండేపల్లి, లక్షెట్టిపేట, జన్నారం మండలాల విద్యుత్ వినియోగదారుల కు నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినియోగదారులకు సేవలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే నిజామాబాద్ లోని సిజిఆర్ ఎఫ్ కార్యాలయంలో ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతరం వినియోగదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సభ్యుడు సలంద్ర రామకృష్ణ, ఫైనాన్స్ సభ్యుడు లాకావత్ కిషన్, ఇండిపెండెంట్ సభ్యుడు మర్రిపల్లి రాజా గౌడ్, డి ఈ ఎండి ఖాదర్, ఏ డి ఈ ప్రభాకర్, లక్షెట్టిపేట ఏఈ గణేష్, దండేపల్లి ఏఈ బాపు, జన్నారం ఏ ఈ లచ్చన్న సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర లో 10 కోట్ల రూ.తో నూతన బస్ స్టేషన్ నిర్మాణం.

**శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క.**
**నూతన బస్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**
**మధిర డిపో క్రింద నూతన బస్సు లను ఊపి జెండా ప్రారంభించిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్.**







మధిర జూన్ 18 (వుదయం ప్రతినిధి) మధిరలో 10 కోట్లరూ.తో నిర్మించనున్న నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మల్లు బట్టి విక్రమార్క తో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగు ఫ్లాట్ ఫారమ్స్ గా ఉన్న మధిర బస్ స్టేషన్ ను 10 ప్లాట్ ఫార్మ్ గా ఆధునికరిస్తూ 10 కోట్ల రూ. తో నిర్మించే కొత్త బస్ స్టేషన్ ను నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీ దివాలా తీసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని నిలబెట్టి ఈ సంస్థను అభివృద్ధి పథంలో నడపటానికి ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. కల్లిబొల్లి మాటలతో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టింది అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత విద్యుత్తు పథకం అమలు చేశామని దీనివల్ల లక్షలాది మధ్యతరగతికుటుంబాలు లబ్ది పొందాయని వారు తెలిపారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ పథకంలో ఒక్క ఇల్లు కూడా లబ్ధిదారునికి ఇవ్వలేదని, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద ప్రతి నియోజకవర్గానికి ఇల్లు కేటాయించినట్లు ఈ ఇళ్ల నిర్మాణానికి ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలుకేటాయించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రేషన్ కింద సన్న బియ్యం కేటాయించి తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు చేసిందన్నారు. గత ప్రభుత్వం సన్న బియ్యం వాగ్దానం చేసిన ఏ రోజు ఇవ్వలేదన్నారు. నేడు తెల్ల కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక రకాల పథకాలు అమలు చేస్తున్నామని ఇంకా ఎన్నో పథకాలు అమలు చేయటానికి ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం


చేవెళ్ల, జూన్ 18వుదయం ప్రతినిధి): చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో బుధవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట ఎయిర్పోర్ట్కు బాంబు బెదిరింపు

సికింద్రాబాద్, జూన్ 18వుదయం ప్రతినిధి): బేగంపేట విమానాశ్రయాలో బాంబు పెట్టినట్టు గుర్తు తెలియని దుండగుడు విమానాశ్రయానికి ఫోన్ చేసిన ఘటన బుధవారం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్లతో కలిసి విమానాశ్రయ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది

మేడ్చల్, జూన్ 18(ఎ.ఎం.ఎస్): పేదవారికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం అమలు చేయడం జరుగుతుందని మేడ్చల్ మండల అధ్యక్షుడు రమణ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లబ్ధి దారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.

# బిజినెస్



# బంగారం ధరలు భారీగా పతనం..

## తులం ధర ఎంత తగ్గిందో తెలుసా..?



న్యూయార్క్ నుండి న్యూఢిల్లీ వరకు బంగారం ధరలో భారీ తగ్గుదల కనిపించింది. ఢిల్లీలో బంగారం ధర రూ.1200 తగ్గగా, మరోవైపు, న్యూయార్క్‌లో బంగారం ధర 12 డాలర్లకు పైగా తగ్గింది. పరుగులు పెడుతున్న బంగారం ధరలు కాస్తా ఉపశమనం కలిగించాయి. ఇటీవల లక్షరూపాయలు దాటిన బంగారం ధరలు.. తర్వాత 95 వేల వరకు దిగి వచ్చాయి. అయితే గత రెండు రోజుల నుంచి తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. ఏకంగా లక్షా 2వేలకుపైగా ఎగబాకింది. ఇక వెండి ధర కూడా అంతే.. కిలో వెండి ధర లక్షా 10 వేలకుపైగా వెళ్లింది. అయితే తాజాగా జూన్ 17వ తేదీన రాత్రి 7 గంటల సమయానికి తులం బంగారం ధరపై భారీగా దిగి వచ్చింది. పెరుగుతున్న బంగారం ఒక్కసారిగా దిగి వచ్చింది. అయితే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై 1140 రూపాయలు తగ్గి లక్షా 370 రూపాయల వద్ద ఉంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై 1050 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,000 రూపాయల వద్ద కొనసాగుతోంది. అయితే ఇది ఉపశమనం కలిగించే అంశం కాకపోయినా పెరుగుతున్న ధరలకు కొంత మేలనే చెప్పాలి. ఇంత తగ్గుముఖం పట్టినా సామాన్యుడు మాత్రం కొనలేని పరిస్థితి ఉంది. ఎంత తగ్గినా ప్రస్తుతం బంగారం కొనాలంటే లక్ష రూపాయలు పెట్టుకోవాల్సిందే. అయితే న్యూయార్క్ నుండి న్యూఢిల్లీ వరకు బంగారం ధరలో భారీ తగ్గుదల కనిపించింది. ఢిల్లీలో బంగారం ధర రూ.1200 తగ్గగా, మరోవైపు, న్యూయార్క్‌లో బంగారం ధర 12 డాలర్లకు పైగా తగ్గింది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే ప్రపంచంలోనే అతిపెద్ద భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత మధ్య బంగారం ధర ఎందుకు తగ్గింది? ఒక పెద్ద సంక్షోభం ముగిసే సంకేతాలు ఏమైనా ఉన్నాయా? ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణలో భాగంగా ఇరాన్ దౌత్యపరమైన ప్రయత్నాలు చేస్తోందనే భావన వ్యాపారులలో వేగంగా వ్యాపిస్తోంది. మరోవైపు, వెండి ధరలు పెరిగాయి. ఢిల్లీలో వెండి ధర స్వల్పంగా పెరిగింది. మరోవైపు, ఫ్యూచర్స్ మార్కెట్లో వెండి ధర రికార్డు స్థాయికి చేరుకుంది. న్యూయార్క్‌లో వెండి ధరల్లో కూడా పెరుగుదల ఉంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం బంగారం ధర 10 గ్రాములకు రూ.1,200 తగ్గి రూ.1,00,170కి చేరుకుంది. మునుపటి ట్రేడింగ్ సెషన్‌లో, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.1,01,370 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.1,100 తగ్గి రూ.99,450కి చేరుకుంది (అన్ని పన్నులతో సహా). 10 గ్రాములకు రూ.1,00,550 వద్ద ముగిసింది. అయితే, మంగళవారం, వెండి ధర రూ.100 పెరిగి కిలోకు రూ.1,07,200కి చేరుకుంది (అన్ని పన్నులతో సహా). మునుపటి ట్రేడింగ్ సెషన్‌లో, వెండి కిలోకు రూ.1,07,100 వద్ద ముగిసింది.




## జియో వినియోగదారులకు గుడ్‌న్యూస్..

ఈ ప్రయోజనాలను ఒకే ఆఫర్‌లో అందించడం ద్వారా కొత్త వినియోగదారులకు డిజిటల్ అనుభవాన్ని సులభతరం చేయడం జియో లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం రూ.349తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు. కొత్త మొబైల్ పరికరాన్ని కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ప్యాక్ డిజిటల్ యుటిలిటీ, అనుభవాన్ని పెంచే లక్ష్యంతో శక్తివంతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్రయోజనాలను ఒకే ఆఫర్‌లో అందించడం ద్వారా కొత్త వినియోగదారులకు డిజిటల్ అనుభవాన్ని సులభతరం చేయడం జియో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆఫర్ కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలుదారులను, బహుళ ప్లాట్‌ఫామ్‌లలో జియో అనుభవాన్ని అన్వేషించాలనుకునే వారికి విస్తృతంగా ప్రయోజనం చేకూర్చనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న జియో రిటైలర్లు, పార్టనర్ అవుట్‌లెట్‌ల వద్ద ఈ స్టార్టర్ ప్యాక్ అందుబాటులో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్ (తెలంగాణ, ఏపీ)లో జియో మరోసారి తన ఆధిపత్యాన్ని నిరూపించింది. ఏప్రిల్ 2025కి విడుదలైన ఀ=ూ× నివేదిక ప్రకారం.. జియో వైర్‌లెస్ మొబిలిటీ, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, 5+ ఫిక్స్‌డ్ వైర్లెస్ యాక్సెస్ విభాగాలలో అద్భుతమైన సబ్‌స్క్రైబర్ వృద్ధిని చూపించింది. అత్యంత పోటీ ఉన్న వైర్లెస్ (మొబైల్) విభాగంలో జియో ఏప్రిల్ 2025లో అత్యధిక నెట్ సబ్‌స్క్రైబర్ జోడింపుతో టాప్‌లో నిలిచింది. ఀ=ూ× డేటా ప్రకారం, జియో 95,310 కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మార్చి 2025లో 3,17,76,074 ఉన్న మొత్తం వినియోగదారులను ఏప్రిల్ 2025లో 3,18,71,384కి పెంచింది. జియో ఫైబర్ లోనూ ఏపీ టెలికాం సర్కిల్‌లో జియో ముందంజలో ఉంది. ఏప్రిల్ 2025లోనే జియో ఫైబర్ 54,000కి పైగా కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మొత్తం వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌ను సుమారు 1.66 మిలియన్లకు విస్తరించింది. వేగంగా విస్తరిస్తున్న 5+ ఖీౌూ విభాగంలో జియో ఎయిర్‌ఫైబర్ తెలుగు రాష్ట్రాలలో స్పష్టమైన మార్కెట్ లీడర్‌గా నిలిచింది. ఏప్రిల్ 2025 నాటికి జియో ఎయిర్‌ఫైబర్ దేశవ్యాప్తంగా 6.14 మిలియన్లకి పైగా సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. ఇందులో పెద్ద భాగం ఏపీ, తెలంగాణ ఉంది. ఏపీ సర్కిల్‌లో జియో ఎయిర్‌ఫైబర్ సబ్‌స్క్రైబర్ బేస్ జనవరి 2025లో 427,439 నుండి ఏప్రిల్‌లో 523,000కి పెరిగి, ప్రాంతంలో 80%కి పైగా మార్కెట్ షేర్‌ను దక్కించుకుంది. ఈ వృద్ధికి జియో వేగవంతమైన 5+ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలు,

సరసమైన ధరలు, రూరల్, సెమీ-పట్టణ ప్రాంతాలలో ఫైబర్ కేబుల్స్ వేసే సమస్యలను అధిగమించి హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించే సామర్థ్యం కారణమని చెప్పవచ్చు.

# మార్కెట్లో లాభాల స్వీకరణ



మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లలో ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించడంతో మంగళవారం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ముగిశాయి. ఒక దశలో 369 పాయింట్లకు పైగా పతనమైన సెన్సెక్స్.. చివరికి 212.85 పాయింట్ల నష్టంతో 81,583.30 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 93.10 పాయింట్లు కోల్పోయి 24,853.40 వద్ద క్లోజైంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు మళ్లీ కాస్త ఎగబాకడంతో పాటు ఈ వారంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రామాణిక వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో ట్రేడర్లు ముందు జాగ్రత్త ధోరణితో వ్యవహరించారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్లపై త్వరలోనే సుంకాలను ప్రకటించనున్నారన్న వార్తలతో ఔషధ కంపెనీల షేర్లూ ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 21 నష్టాలు చవిచూడగా.

. సన్‌ఫార్మా షేరు 2.18 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.67 శాతం వరకు నష్టపోయాయి. గత నెలతో ముగిసిన ఏడాది కాలంలో మ్యూచువల్ ఫండ్ పథకాల్లోని తెలంగాణ ఇన్వెస్టర్ల ఆస్తులు 32.08 శాతం పెరిగాయని మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తెలిపింది. ఫండ్ల నిర్వహణలోని వీరి నగటు ఆస్తులు 2024 మే నాటికి రూ.93,601.95 కోట్లుగా ఉండగా.. 2025 మే నాటికి రూ.1,23,633.60 కోట్లకు పెరిగాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ఆధారంగా విశ్లేషించి మోతీలాల్ ఓస్వాల్ ఈ డేటాను విడుదల చేసింది. మీడియా చానెళ్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా షేర్లను సిఫారసు చేసే మార్కెట్ నిపుణుడు, ఐఐఎఫ‌ఎల్ మాజీ డైరెక్టర్ సంజీవ్ భాసిన్‌తోపాటు 11 మందిని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి నిషేధిస్తూ సెబీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. స్టాక్ రికమండేషన్లలో భాగంగా కొన్ని కంపెనీల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచేందుకు సాయపడ్డారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సెబీ ఈ చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియ ద్వారా అయాచితంగా లబ్ధి పొందిన రూ.11.37 కోట్లను తమ వద్ద జమ చేయాలని నియంత్రణ మండలి వారిని ఆదేశించింది.

## మార్కెట్లోకి బజాజ్ చేతక్ 3001 ఎలక్ట్రిక్ స్కూటర్..

బజాజ్ ఆటో తన బెస్ట్ సెల్లింగ్ జుఎ శ్రేణి చేతక్‌లో కొత్త మోడల్‌ను విడుదల చేసింది. కంపెనీ బజాజ్ చేతక్ 3001 పేరిట మార్కెట్లోకి విడుదల చేసిం... స్కూటర్ నుండి నవీకరించబడిన వెర్షన్. చేతక్ 35 జుఎ ప్లాట్‌ఫామ్... లో ఫ్లోర్‌బోర్డ్-మౌంటెడ్, 3.0ఎెఔష్ర బ్యాటరీ కూడా ఉంది. కంపె... ఎక్స్-షోరూమ్ ధరకు విడుదల చేసింది. కొత్త ఫ్లోర్‌బోర్డ్ బ్యాటరీ ఆ... కే ఛార్జ్‌లో 127 కి.మీ. పరిధిని ఇవ్వగలదు. దీనితో పాటు.. ఈ స్కూట... పట్టుకోవడానికి 35ూ పెద్ద బూట్ స్పేస్‌ను కల్పించారు. ఈ స్కూటర్... లం 3 గంటల 50 నిమిషాల్లో 0 నుండి 80% వరకు ఛార్జ్ అవుతు... యానికొస్తే..ఈ స్కూటర్‌లో మ్యాజిక్ కంట్రోల్, గైడ్ మీ హోమ్ ... లైట్, ఆటో-ఫ్లాషింగ్ స్టాప్ లాంప్ ఉన్నాయి.






## త్వరలో ఇంటెల్‌లో భారీగా కార్మికుల తొలగింపు

ప్రముఖ టెక్ దిగ్గజం ఇంటెల్ భారీగా ఉద్యోగులు, కార్మికులను ఇంటికి పంపించే పనిలో ఉంది. ఇప్పటికే వేలాది మందిని తొలగించిన ఈ సంస్థ వచ్చే జులైలో మరింత మందిపై వేటు వేయడానికి సిద్ధం అవుతోంది. తదుపరి తొలగింపుల్లో ఫ్యాక్టరీలో పని చేసే 15-20 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం ఉండొచ్చని రిపోర్టులు వస్తోన్నాయి. ఇంటెల్ నూతన సిఇఒగా లిప్ బు టాన్ మార్చిలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆయన పొదుపు చర్యలకు ప్రణాళికలు రూపొందించారు. కంపెనీ విడుదల చేసిన అంతర్గత మెమో ప్రకారం ఇంటెల్‌లో కొత్త విడత తొలగింపులు జులై మధ్యలో ప్రారంభమై నెలాఖరు నాటికి ముగిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నిర్ణయం చాలా బాధాకరమైనదని.. కానీ పరిశ్రమ సవాళ్లను పరిష్కరించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతో అవసరమనం ఇంటెల్ చిప్ మ్యానుఫ్యాక్చరింగ్ చీఫ్ నాగ చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇంతక్రితం ఇంటెల్ 2024లో 15,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందులో ఒరెగాన్‌లో 3,000 మంది సిబ్బంది ఉన్నారు. మరోమారు ఒరెగాన్ ఉద్యోగులపై వేటు పిడుగు పడనుందని అంచనా.

# హైదరాబాద్ టు అడిస్ అబాబా

**విమాన సర్వీస్ ప్రారంభించిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్**




ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్.. హైదరాబాద్ నుంచి అడిస్ అబాబాకు నేరుగా విమాన సర్వీస్‌ను ప్రారంభించింది. మంగళవారం నుంచి ఈ డైరెక్ట్ విమాన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఇంటర్నేషనల్ సర్వీసెస్) టెక్లెహమ్మనోత్ జీ యోహన్నెస్ తెలిపారు. హైదరాబాద్ నుంచి వారానికి మూడు సార్లు, అడిస్ అబాబా నుంచి మంగళ, గురు, శని వారాల్లో ఈ విమాన సర్వీసను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఇథియోపియా ఎయిర్‌లైన్స్ ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై నగరాల నుంచి వారానికి 50 ప్రయాణికుల, కార్గో విమాన సర్వీసులను నిర్వహిస్తోందన్నారు. వృద్ధికి అపార అవకాశాలు: భారత్‌లో మెడికల్ టూరిజం శరవేగంగా వృద్ధి చెందుతూ వస్తుండటం ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్‌కు ఎంతగానో కలిసిరానుందని యోహన్నెస్ తెలిపారు. ఇందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌లోని హాస్పిటల్స్‌కు ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే రోగులకు ప్రత్యేక సేవలను అందించాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకోసం ప్రధాన హాస్పిటల్స్‌తో ఇప్పటికే చర్చలు సాగిస్తున్నట్లు తెలిపారు.

త్వరలోనే మెడికల్ టూరిజం ప్యాకేజీ పేరుతో ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు. దీంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నట్లు యోహన్నెస్ తెలిపారు. కాగా హైదరాబాద్ నుంచి పూర్తి స్థాయిలో కార్గో సేవలను ప్రారంభించాలని చూస్తున్నామన్నారు.

కొవిడ్ సమయంలో పాక్షికంగా ఫార్మా ఉత్పత్తులను రవాణా చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో ఫార్మా సహా ఐటీ సంబంధిత ఎగుమతి సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం




## అహ్మదాబాద్ టు లండన్..
## ఎయిరిండియా విమానంలో సమస్య

దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం లండన్ వెళ్తుండగా అహ్మదాబాద్‌లో కూలిపోయిన సంఘటన మరువక ముందే మరికొన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడ్డాయి. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానం లోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు. ఎయిరిండియా ఏఐ 159 బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమం లోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా, సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్ విమానం ఇదే అకావడం గమనార్హం. అయితే సాంకేతిక సమస్య వార్తలను ఎయిరిండియా తోసిపుచ్చింది. విమానం అందుబాటులో లేకపోవడం వల్లే సర్వీసును రద్దు చేసినట్టు తెలిపింది. " గగనతల ఆంక్షలు, అదనపు ముందు జాగ్రత్త తనిఖీలు తదితర కారణాలతో ఆ విమానం అందుబాటులో లేదు. అందువల్లే అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే సర్వీసును రద్దు చేశాం. అంతేగానీ సాంకేతిక సమస్య వల్ల కాదు " అని ఎయిరిండియా ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసింది. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్టు తెలిపింది. టికెట్ క్యాన్సిల్ చేసుకోవాలనుకుంటే పూర్తి రీఫండ్ ఇస్తామని పేర్కొంది. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబై వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను దించేసి తనిఖీలు చేపట్టారు.

## పశ్చిమాసియాలో మృత్యుఘోష

ఇరాన్–ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధంతో పశ్చిమాసియాలో మృత్యుఘోష మారణహోమం జరగుతుంది. రెండు దేశాల ప్రతీకార దాడులతో వేలమంది చనిపోతున్నారు. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయిల్ ఇరాన్ పై దాడులు చేస్తోంది. ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా నెతన్యాహు దాడులకు తెగబడుతున్నారు. అదే విధంగా ఇరాన్ కూడా ఇజ్రాయిల్ ప్రతీదాడులకు దిగి..పలు ప్రాంతాలపై క్షిపణుల వర్షం కురిపిస్తుంది. తాజాగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇరాన్‌లో 585 మంది మృతి చెందినట్లు మానవ హక్కుల సంఘాలు తెలిపాయి. దాదాపు 1326 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో 239 మంది టెహ్రాన్ పౌరులు, 126 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య పరస్పర క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున టెహ్రాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుడు శబ్దాలు వినిపించాయి. సైరన్లు మోగాయి. అటు టెల్ అవీవ్‌లోనూ పేలుళ్లు సంభవించాయి. ఉద్రిక్తతల దృష్ట్యా జెరూసలెంలోని అమెరికా ఎంబసీని శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఇజ్రాయెల్‌పై హైపర్ సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది. యుద్ధం తీవ్రమవుతుండడంతో వేల సంఖ్యలో ప్రజలు టెహ్రాన్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు



## ఇరాన్ సుప్రీం లీడర్ కీలక వ్యాఖ్యలు

పశ్చిమాసియాలో ఇరాన్–ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధం ఆరో రోజుకు చేరుకుంది. ఈక్రమంలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయిల్ దేశానికి బలమైన కౌంటర్ ఇస్తామని, ఆదేశ దాడులకు తగ్గిన గుణపాఠం చెప్పుతామన్నారు. "ఉగ్రవాద జియోనిస్ట్ పాలనకు మనం బలమైన ప్రతిస్పందన ఇవ్వాలి. జియోనిస్టుల పట్ల మేము కనికరం చూపము అని ఆయన రాసుకొచ్చారు. మరోవైపు, ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య పరస్పర క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున టెహ్రాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుడు శబ్దాలు వినిపించాయి.

సైరన్లు మోగాయి. అటు టెల్ అవీవ్‌లోనూ పేలుళ్లు సంభవించాయి. ఉద్రిక్తతల దృష్ట్యా జెరూసలెంలోని అమెరికా ఎంబసీని శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు.

## భారత్‌కు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు..



న్యూఢిల్లీ: పాకిస్థాన్ తో భారత్‌కు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బుధవారం మోడీ, ట్రంప్‌తో 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని, ట్రంప్ కు వివరించారు. "జి7 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ప్రధాని మోడీ, ట్రంప్ సమావేశం కావాల్సి ఉంది. ట్రంప్ ముందుగానే అమెరికాకు తిరిగి వెల్లడంతో ఈ సమావేశం జరగలేదు. ఈ క్రమంలో ట్రంప్ అభ్యర్థన మేరకు ఈరోజు ఇద్దరు నాయకులు ఫోన్‌లో మాట్లాడారు" అని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఇద్దరు నాయకులు దాదాపు 35 నిమిషాలు మాట్లాడుకున్నారని ఆయన అన్నారు. "ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ట్రంప్, ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో మద్దతు కూడా తెలిపారు. ఆ తర్వాత వారు మాట్లాడుకోవడం ఇదే మొదటిసారి. కాబట్టి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోడీ, ట్రంప్‌తో వివరంగా మాట్లాడారు" అని ఆయన చెప్పారు. ఇద్దరి మధ్య సంభాషణ సందర్భంగా.. ఉగ్రవాదంపై భారత్ కఠినమైన వైఖరిని ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. పాకిస్తాన్‌తో జమ్మూ కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో అమెరికా లేదా మూడవ వ్యక్తి నుండి ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎప్పుడూ అంగీకరించదని ట్రంప్‌కు మోడీ చెప్పారు. కాగా, ఇస్లామాబాద్ అభ్యర్థన తర్వాతే భారత్ కాల్పుల విరమణకు అంగీకరించిందని మిస్రీ తెలిపారు.

## టెహ్రాన్ నుంచి వెళ్లిపోండి
### చైనీస్ ఎంబసీ అడ్వైజరీ

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న దాడులు పూర్తిస్థాయి యుద్ధంగా మారుతుండటంతో టెహ్రాన్ నుంచి వెళ్లిపోవాలని, టెల్ అవీవ్‌ను కూడా ఖాళీ చేయాలని చైనా తమ పౌరులకు సూచించింది. పౌర మరణాలు పెరుగుతుండటం, భద్రత క్షీణిస్తుండటంతో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లిపోవాలని సూచించింది. ఇజ్రాయెల్, దాని చుట్టుపక్కల



ప్రాంతాలను సాధ్యమైనంత త్వరగా విడిచి వెళ్లాలని, గగనతలాన్ని మూసివేసిన నేపథ్యంలో భూ మార్గంలో జోర్డాన్‌కు చేరుకోవాలని టెల్ అవీవ్‌లోని చైనీస్ ఎంబసీ అడ్వైజరీ విడుదల చేసింది. ఇదేవిధమైన ప్రకటన ఇజ్రాయెల్ కూడా చేసింది. తమ లక్ష్యాలు ఇంకా పూర్తికాకపోవడంతో ఇరాన్‌లోని ఆయుధాగారాల సమీపంలో ఉన్న ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలిపోవాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఇప్పటికే ఇరాన్ రాజధాని టెహ్రాన్ గగనతలంపై తమకు పట్టు చిక్కిందని ఇజ్రాయెలీ సైన్యం ప్రకటించిన సంగతి విదితమే. తాజాగా టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలని ఇరాన్ పౌరులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాల్సిందని, ఇప్పుడు ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఇది ఎంత సిగ్గుమాలిన చర్య అన్నారు. మరింత ఆలస్యం కాకముందే ఇజ్రాయెల్‌తో సమస్యను తగ్గించుకోవాలని సూచించారు. ఇప్పటికే రెండు సార్లు అవకాశం ఇచ్చామని వెల్లడించారు.

## సద్దాంకు పట్టిన గతే!
## స్వరం మార్చిన ట్రంప్

పేలుళ్ళతో టెహరాన్ నగరం మార్మోగిపోతోంది. సెంట్రల్, ఉత్తర టెహరాన్‌ల్లో రెండు భారీ పేలుళ్ళు జరిగిన శబ్దాలు వినిపించాయి. అయితే జరిగిన నష్టం వివరాలు వెంటనే తెలియరాలేదు. ఇరాన్ మిలటరీ, అణు స్థావరాలే లక్ష్యంగా ఆకస్మికంగా దాడులు మొదలు పెట్టిన ఇజ్రాయిల్ ఐదు రోజుల నుంచి రాజధాని టెహరాన్‌పై దాడులను విస్తరిస్తూ వస్తోంది. పశ్చిమ ఇరాన్‌లో పలుచోట్ల యుద్ధ విమానాలతో బాంబుల వర్షం కురిపించింది. టెహరాన్ విమానాశ్రయమే లక్ష్యంగా దాడులకు దిగింది. అక్కడ గల రెండు ఎఫ్–14 యుద్ధ విమానాలు ఈ దాడుల్లో ధ్వంసమైన దృశ్యాలను ఐడీఎఫ్ విడుదల చేసింది. ఇరాక్ నేత సద్దాం హుస్సేన్‌కు ఎలాంటి గతి పట్టిందో ఇరాన్ గుర్తుంచుకోవాలని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేనిని హెచ్చరించింది. ఇజ్రాయిల్ మిలటరీ, సెక్యూరిటీ సర్వీస్ కమాండర్లతో సమావేశం సందర్భంగా ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ ఈ హెచ్చరిక చేశారు. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ వచ్చిన ఇరాక్ నియంతకు ఎలాంటి పరిస్థితి ఎదురైందో అదే ఇరాన్ నియంతకు కూడా ఎదురవుతుందని ఆయన హెచ్చరించారు. మరోవైపు టెహరాన్ నగరాన్ని ఖాళీ చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రజలను కోరుతూ పోస్ట్ పెట్టారు. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు ముమ్మరమైన వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ పూర్తిగా అణ్వాయుధాలను వదిలిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరాన్ అణు సమస్యకు 'వాస్తవమైన ముగింపు' వుండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణను తాము కోరుకోవడం లేదని అన్నారు. ఇంతకుముందు రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరగాలని వ్యాఖ్యానించిన ట్రంప్ తాజాగా అందుకు భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. తాజాగా జరిగిన దాడుల్లో ఇరాన్ సీనియర్ సైనిక అధికారి, ఇరాన్ మత పెద్ద ఖోమైనికి కీలకమైన సన్నిహిత సలహాదారైన అలా షాద్మాని మరణించినట్టు ఇజ్రాయిల్ వర్గాలు తెలిపాయి. సెంట్రల్ టెహరాన్‌లోని ఒక రహస్థ స్థావరంలో దాగి ఉండగా సమాచారం తెలుసుకుని దాడి జరిపినట్టు పేర్కొన్నాయి. ఈ ఐదు రోజుల దాడుల్లో ఇరాన్ పలువురు కీలకమైన సైనికాధికారులను కోల్పోయింది.

### టెహరాన్‌ను ఖాళీ చేయండి
### ఇరాన్ ప్రజలకు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య మొదలైన ఘర్షణలు ఐదోరోజుకు చేరుకోవడంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం హుటాహుటిన కెనడా నుంచి వాషింగ్టన్ తిరిగి వచ్చారు. జీ–7 సదస్సుకు హాజర య్యేందుకు కెనడా వెళ్లిన ట్రంప్ తన పర్యటనను కుదించుకొని ఒక రోజు ముందే స్వదేశానికి చేరుకున్నారు. 'మధ్యప్రాచ్యంలో జరుగు తున్న పరిణామాల దృష్ట్యా ప్రపంచ నేతల సమావేశం నుంచి ట్రంప్ తిరిగి వచ్చారు' అని శ్వేతసౌధం తెలిపింది. అధ్యక్ష భవనంలోని సిట్యుయేషన్ గదిలో సిద్ధంగా ఉండాలని ట్రంప్ తన జాతీయ భద్రతా బృందాన్ని ఆదేశించారంటూ వార్తలు వచ్చాయి. సంక్షోభాల సమయంలో అమెరికా ఇంటెలిజెన్స్, జాతీయ భద్రతా బృందం ఈ గదిలో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటుంది. 'కెనడా నుంచి నేను వాషింగ్టన్‌కు తిరిగి రావడానికి, కాల్పుల విరమణకు ఏం సంబంధం లేదు. దాని కంటే పెద్ద పనే ఉంది. వేచి చూడండి' అని ట్రంప్ విలేకరులను ఉరిన్నా చెప్పారు. ఇదిలావుండగా కెనడాలో ట్రంప్ ఇరాన్ ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. అమెరికాతో అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాల్సిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెడుతూ 'అణు ఒప్పందంపై సంతకం చేయాలని నేను ఇరాన్‌కు చెప్పాను. వారు చేసి ఉండాల్సింది. కానీ చేయలేదు. సిగ్గుచేటు. ప్రాణనష్టం జరిగింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు. అంతా అయిపోయిందని నేను అంటున్నాను. ప్రతి ఒక్కరూ టెహరాన్‌ను ఖాళీ చేయాలి' అని హెచ్చరించారు.



### డికె శివకుమార్ సోదరుడు సురేష్‌కు ఈడీ సమన్లు

కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ ) సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం ఈ సమన్లు పంపినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. జూన్ 19న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సూచించారు. గత ఏప్రిల్‌లో ఐశ్వర్య గౌడ అనే మహిళను ఈడీ అరెస్టు చేసింది. ఈమెకు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని, అప్పట్లో వార్తలు వచ్చాయి. తాను పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులకు సన్నిహితురాలినని, బంగారం, నగదు, బ్యాంకు డిపాజిట్లపై అధిక లాభాలు ఇప్పిస్తానని నమ్మించి పలువురిని ఆమె మోసం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో డీకే సురేశ్ పేరును ఆమె దుర్వినియోగం చేసిందని ఆరోపణలు వచ్చాయి. సురేశ్‌కు తాను సోదరినని చెబుతూ మోసాలకు పాల్పడిందని ఫిర్యాదులు వచ్చాయి. గౌడ, ఆమె భర్త హరీష్ కెఎన్‌పై కూడా ఈడీ కేసులు నమోదు చేసింది.

## యుద్ధం మొదలైంది..
## ప్రకటించిన ఇరాన్ సుప్రీం లీడర్

ఇజ్రాయెల్ వైమానికి దాడులు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ యుద్ధాన్ని ప్రకటించాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది అంటూ పోస్ట్ చేశాడు. అంతకుముందు, తన సోషల్ మీడియా ట్రూత్ ద్వారా ఖమేనీ లొంగిపోవాలంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశాడు. ఇరాన్ సుప్రీం లీడర్ ఎక్కడ దాక్కున్నాడో అమెరికాకు తెలుసు అని.. కానీ, తాము చంపబోమని.. మర్యాదగా లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరిస్తూ.. జాతీయ భద్రతా బృందంతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో కూడా మాట్లాడారని వైట్ హౌస్ తెలిపింది. ఓ వైపు టెహ్రాన్ అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండగా.. ట్రంప్ కూడా టెల్ అవీవ్‌తో చేతులు కలిపేందుకు ఆలోచిస్తున్నట్లు అమెరికా మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌పై దాడులు తీవ్రం అయ్యే అవకాశం ఉండటంతో ఖమేనీ బుధవారం స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కౌంటర్ గా స్పందిస్తూ ఖమేనీ సంచలన ప్రకటన చేశారు. ఇస్లామిక్ మతపరమైన వ్యక్తి హైదర్‌ను ప్రార్థిస్తూ.. "నమి" పేరుతో యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో ప్రకటించాడు.



## ఇరాన్ సుప్రీం లీడర్ ఎక్కడ దాక్కున్నాడో మాకు తెలుసు..

ఇరాన్–ఇజ్రాయెల్ దేశాల మధ్య జరుగుతున్న భీకర వైమానిక దాడులతో పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. క్షిపణులతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండటంతో ఇరాన్ సుప్రీం అయతుల్లా అలీ ఖమేనీ రహస్య బంకలోకి వెళ్లి దాకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక కామెంట్స్ చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో అమెరికాకు తెలుసని.. కానీ, ఇప్పటికీ ఆయనను చంపాలని కోరుకోవడం లేదని ట్రంప్ అన్నారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియాలో.." "సుప్రీం లీడర్" అని పిలవబడే వ్యక్తి ఎక్కడ దాక్కున్నాడో మాకు ఖచ్చితంగా తెలుసు. అతను సులభమైన లక్ష్యం, కానీ అక్కడ సురక్షితంగా ఉన్నాడు. ప్రస్తుతానికి మేము అతన్ని బయటకు తీసుకురావాలనుకోవడం లేదు. కానీ, పౌరులపై లేదా అమెరికన్ సైనికులపై క్షిపణులు ప్రయోగించాలని మేము కోరుకోవడం లేదు. మా ఓపిక నశించిపోతోంది" అని పేర్కొన్నాడు. ఐదు రోజులుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్–ఇరాన్ వివాదం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరించారు.

## కమల్ హాసన్ చిత్రం థగ్ లైఫ్ విడుదల వివాదం

కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమా ప్రదర్శనను నిషేధించవలసిందిగా కర్ణాటక థియేటర్ యజమానులపై తుపాకి గురిపెట్టి బెదిరించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది.కన్నడ భాషపై కమల్ హాసన్ వివాదాస్పద వ్యాఖ్యల తర్వాత కర్ణాటకలో ఆ చిత్రం పై నిషేధం విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం నాడు తీవ్రంగా స్పందించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్ సి) సర్టిఫైడ్ సినిమా ఏదైనా విడుదల చేయాల్సిందేనని చట్టం నిర్దేశిస్తోందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమాపై నిషేధాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై బుధవారంలోగా తన ప్రతిస్పందనను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు కర్ణాటక ప్రభుత్వాన్ని కోరింది. కర్ణాటక హైకోర్టు ముందు పెండింగ్ లో ఉన్నవిషయాన్ని కూడా బదిలీ చేసింది. ఈ వివాదంలో నటుడిని క్షమాపణ కోరాల్సిన అవసరం కానీ, పని కానీ తమకు లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సిబిఎఫ్ సి సర్టిఫికేట్ ఉన్న ఏ సినిమానైనా విడుదల చేయాలన్నది రూల్ ఆఫ్ లా అని, రాష్ట్ర ప్రభుత్వం ఆ చిత్రం ప్రదర్శన జరిగేటట్లు చూడాలని కోర్టు పేర్కొంది. సినిమా హాళ్లు తగులపడతాయనే భయంతో సినిమాను ప్రదర్శించకూడదనడం సరికాదని పేర్కొంది. జనం సినిమాను చూడకపోవచ్చు. అదివేరే విషయం. జనాలు సినిమా చూడాలని కోర్టు ఎలాంటి ఆదేశాన్ని జారీ చేయడంలేదు.

# చక్కని ఆరోగ్యం

## వేప ఆకుతో ఇలా చేస్తే చాలు.. ఆ సమస్యలకు చరమగీతం..

ఆకులు, కాయలు, బెరడు, కలప సహా మొత్తం ఔషధ గుణాలు దాగి ఉన్న ప్రకృతి ప్రసాదించిన వరం వేప చెట్టు. వేప పుల్లలతో పళ్లు తోముకోవడం వలన నోరు పరిశుభ్రమవడమే కాకుండా.. ఆరోగ్యంగానూ ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులు చర్మ సమస్యల నివారణలో అద్భుతంగా పని చేస్తుంది. వేపను అనేక ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తున్నారు. చర్మ సౌందర్య ఉత్పత్తులలోనూ ఉపయోగిస్తున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో అనేక సమస్యల నుండి కాపాడుతుంది. వేప వలన కలిగే మరిన్ని ప్రయోజనాలు ఇప్పుడు చూద్దాం. చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణం వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. ఇందుకోసం 12 నుంచి 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిపోతాయి. మధుమేహం నివారణిగా వేప ఆకు: వేపలో ఫ్లేవనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు గోళ్ళు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుంది. ఉదర సమస్యలు దూరం: వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్నికాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో నులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియోగం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపడుతుంది. మొటిమల సమస్యకు చెక్: శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది. వైరల్ ఫీవర్ నియంత్రణ కోసం వేప ఆకులు: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొదలైన సమస్యలను తొలగించడంలో వేప సహాయపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. శ్వాసకోశ సమస్యలు నుంచి ఉపశమనం: వేపలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. దగ్గు, ఊపిరితిత్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.





## ఉలవలు తింటారా అనుకోవద్దు..

జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు.

ఉలవలు..మంచి బలవర్ధకమైన ఆహారం. మన శరీరానికి శక్తిని అందించడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లో ఫైబర్ పుష్కలగా ఉంటుంది. ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను తినటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉలవల్లోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో దోహదపడుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంచుతుంది. మూత్ర సంబంధిత సమస్యలు నివారించడంలో ఉలవలు సహాయపడతాయి. దీనికోసం ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్ల తీసుకుంటే మూత్రంలో మంట తగ్గుతుంది. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా పాటించండి. జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగడం ఎంతో మేలు. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు.. తరచూ ఎక్కిళ్లు వచ్చేవారికి ఉలవలు మంచి మందులా పనిచేస్తుంది. తరచూ ఉలవలు తీసుకోవడం వల్ల ఎక్కిళ్ల సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందుతారు. కిడ్నీ సమస్యల నుంచి ఉపశమనం కల్పించడంలో ఉలవలు దోహదపడతాయి. వీటిలోని పోషకాలు కిడ్నీలో రాళ్ల ఏర్పడకుండా రక్షిస్తాయి. అంతేకాదు హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉలవలు రక్షిస్తాయి. పిల్లల ఎదుగుదలకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయి. వారికి బలాన్ని ఇస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. చర్మ సమస్యల నివారణలో, కీళ్ళ నొప్పుల నివారణలో బాగా పని చేస్తాయి.

## పెరుగులో ఉప్పు లేదా చక్కెర..

**ఏది కలిపి తింటే మంచిది..**



చాలా మంది పెరుగు లేకుండా తినడానికి ఇష్టపడరు. ఇది అనేక వంటకాలను తయారు చేయడానికి ప్రధాన పదార్థంగా మారింది. దాని వినియోగం గురించి ప్రజల మనస్సులలో ఎల్లప్పుడూ గందరగోళం ఉంటుంది. పెరుగును చక్కెర లేదా ఉప్పు వేసి తినాలా ? పెరుగు పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. చాలా మంది భోజన సమయంలో పెరుగును తప్పకుండా తీసుకుంటారు. చాలా మంది పెరుగు లేకుండా తినడానికి ఇష్టపడరు. ఇది అనేక వంటకాలను తయారు చేయడానికి ప్రధాన పదార్థంగా మారింది. దాని వినియోగం గురించి ప్రజల మనస్సులలో ఎల్లప్పుడూ గందరగోళం ఉంటుంది. పెరుగును చక్కెర లేదా ఉప్పు వేసి తినాలా ? అని. తీపి పెరుగు మంచిదా ? లేదా ఉప్పుతో మంచిదా? ఉప్పు కలపడం వల్ల పెరుగులోని మంచి బ్యాక్టీరియా చాలా వరకు నశిస్తుంది.

దీని కారణంగా, పెరుగు తీసుకోవడం శరీరానికి అంత ప్రయోజనకరం కాదు. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతుంటే పెరుగులో ఉప్పు వేయకూడదు. అది శరీరానికి హాని కలిగిస్తుంది. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెరుగులో ఉప్పు కలిపి తీసుకోవడం వల్ల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పిత్త సమస్యలు పెరుగుతాయి. అటువంటి పరిస్థితిలో పిత్త సంబంధిత సమస్యలకు దీనిని తీసుకోవడం విషం తాగినట్లే. పెరుగులో ఉప్పు కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. మీరు ఇప్పటికే కడుపు సమస్యలతో బాధపడుతుంటే ఇలా పెరుగు తినకుండా ఉండాలి. దగ్గుతో బాధపడుతుంటే పెరుగులో ఉప్పు కలిపి తినకండి. దీనివల్ల దగ్గు సమస్య పెరుగుతుంది. చక్కెరతో తీసుకుంటో ప్రయోజనం ఏంటి? ప్రజలు పెరుగులో చక్కెర కలిపి తినడానికి కూడా ఇష్టపడతారు. దీని ప్రభావం శరీరంపై కూడా కనిపిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మద్దతు ఇస్తుంది. పెరుగులో ఉండే మంచి బ్యాక్టీరియాను చక్కెర చంపదు. తీపి పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కడుపు చికాకు నుండి ఉపశమనం లభిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల శరీరానికి అధిక కేలరీలు లభిస్తాయి. దీనివల్ల బరువు పెరుగుతారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పెరుగు తినకూడదు. ఇది శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. పెరుగు తీసుకోవడం శరీరానికి ప్రయోజనకరమైన లక్షణాలతో నిండి ఉంటుంది. దీనిలో కొద్ది మొత్తంలో ఉప్పు లేదా చక్కెర కలపవచ్చు. కానీ ఈ సమయంలో శరీర వైద్య పరిస్థితిని జాగ్రత్తగా చూసుకోవడం కూడా ముఖ్యం.

## పాలలో ఎండు ద్రాక్ష నానబెట్టి తినండి..

**మస్తు లాభాలు పొందుతారు..!**

ప్రతి రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలలో నానబెట్టిన ఎండు ద్రాక్షను తీసుకుంటే శరీరానికి చాలా లాభాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోగలిగే ఒక సహజసిద్ధమైన హెల్తీ డ్రింక్. పాలలో ప్రోటీన్లు, కాల్షియం, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఎండు ద్రాక్షలో ఐరన్, ఫైబర్, సహజ చక్కెరలు, చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. పాలు, ఎండు ద్రాక్ష రెండు



కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి, రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియకు మద్దతు ఇచ్చే పోషకాలు అందుతాయి. ముఖ్యంగా నీటిలో కాకుండా పాలలో ద్రాక్షను నానబెట్టి తీసుకుంటే దీని ప్రభావం మరింత పెరుగుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఐరన్ శరీరంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. దాన్ని పాలలో నానబెట్టి తింటే ఐరన్ ఒంటపట్టడం మరింత మెరుగుపడుతుంది. రక్తహీనత (అనీమియా) సమస్య ఉన్నవాళ్లకు ఇది ఒక సహజ మార్గం. పాలలో కాల్షియం ఉంటే ఎండు ద్రాక్షలో బోరాన్ అనే ఖనిజం ఉంటుంది. ఈ రెండింటి కలయిక ఎముకలకు అవసరమైన బలాన్ని ఇస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనతను ఇది తగ్గించే అవకాశం ఉంది. నానబెట్టిన ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ పేగులు చక్కగా పని చేసేలా చేస్తుంది. ఇది మలబద్ధకం, అజీర్తి లాంటి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. పాలలో కలిపి తీసుకోవడం వల్ల ఆమ్ల స్థాయులు నియంత్రితంగా ఉండి, జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పాలు ఎండు ద్రాక్ష రెండింటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని రోగాలు రాకుండా కాపాడుతాయి. రోజూ తీసుకుంటే సాధారణ జలుబు, దగ్గు లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. దీని వల్ల శరీరం శక్తివంతంగా మారుతుంది.ఎండు ద్రాక్షలో ఉండే సహజ చక్కెరలైన గ్లూకోజ్, ఫ్రక్టోజ్ శరీరానికి వేగంగా శక్తిని ఇస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల శక్తి పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతారు.

ఒక గ్లాసు పాలలో 6 నుంచి 8 ఎండు ద్రాక్ష వేసి రాత్రి నానబెట్టండి. ఆ పాలను ఉదయం వడగట్టి.. పాలు తాగకపోయినా సరే ద్రాక్షను తినండి. ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఈ అలవాటు కొన్ని రోజులపాటు పాటిస్తేనే శరీరంలో మంచి మార్పులు కనపడతాయి. మీరు అనీమియా, జీర్ణ సమస్యలు, ఎముకల బలహీనత లాంటి సమస్యలతో బాధపడుతుంటే.. ఇది సహజమైన, సురక్షితమైన పరిష్కారం.

## నల్ల ఎండు ద్రాక్ష కలిపి

### నానపెట్టి తీసుకుంటే ఇన్ని లాభాలా..?



చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాల నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల శరీరానికి లోపలి నుంచి పోషణ, శక్తి లభిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, చియా విత్తనాలలో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య తొలగిపోతుంది. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇవి నానబెట్టిన నీరు మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తొలగిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఎండుద్రాక్ష, చియా విత్తనాలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయి. వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ సహజ చక్కెర, ప్రోటీన్ కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. ఉదయాన్నే వీటి నీటిని తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉండవచ్చు. చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది.

## అరటి పండు తిన్న తర్వాత ఈ పదార్థాలు తింటున్నారా..?

అరటి పండులో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని పోషకాల పవర్ హౌస్ అంటారు. ఈ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటి పండులో మెగ్నీషియం, పొటాషియం, పీచు మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అరటి పండుతో అనేక ప్రయోజనాలున్నప్పటికీ.. కొన్ని ఫుడ్స్‌తో కలిపి తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది

. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి. అరటిపండ్లు తిన్న తర్వాత తీపి పదార్థాలు కూడా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండ్లు తిన్న తర్వాత వాటిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహం లేకపోయినా అరటి పండు తర్వాత స్వీట్స్ తినకూడదని చెబుతున్నారు. అంతేకాదు.. రాత్రిపూట కూడా అరటి పండును అస్సలు తినకూడదని నిపుణులు చెబుతుంటారు. బనానా తిన్న తర్వాత వేయించిన పదార్థాలు తినకూడదు. కారంతో చేసిన పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండాలి. కాఫీలు, టీలు బనానా తిన్నాక తాగడం మానేయాలి. దీని వల్ల జీర్ణసమస్యలు , అలెర్జీలు, ముఖంపై మచ్చలు వస్తాయి. అలాగే అరటిపండు తిన్న తర్వాత కాఫీ తాగకూడదు. ఈ సమయంలో కాఫీ తాగడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. అరటిపండు తిన్న వెంటనే చల్లటి నీరు తాగకూడదు. దీనివల్ల జీర్ణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడతాయి. రాత్రిపూట సాధ్యమైనంతవరకు అరటి పండును తినకపోవడమే మేలు. బంగాళదుంప, అరటి పండును కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలో పిండిపదార్థం ఎక్కువగా ఉంటుంది. రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు ఏర్పడవచ్చు. అందుకే ఈ రెండిండి కాంబినేషన్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.



# సినిమా



## ఆకట్టుకుంటున్న ‘భూ అంటూ భూతం’



నితిన్ హీరోగా నటించిన తాజా చిత్రం ‘తమ్ముడు’. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న “తమ్ముడు” సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ‘భూ అంటూ భూతం..’ రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేనమామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. ‘భూ అంటూ భూతం..’ పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. ‘భూ అంటూ భూతం..’ పాట ఎలా ఉందో చూస్తే – ‘భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుందీ పాట.



## ప్యారడైజ్ లక్ష్యానికి అనుకోని బ్రేకులు

న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అతి పెద్ద ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ది ప్యారడైజ్ ముందు లాక్ చేసుకున్న విడుదల తేదీ మార్చ్ 26. ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది వస్తున్నా సరే వెనక్కు తగ్గకూడదని తొలుత నిర్ణయించుకున్నారు. కానీ తాజా పరిణామాలు ప్యారడైజ్ కు బ్రేక్స్ లా మారుతున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ జరిగినప్పటికీ ఇంకొందరు కీలక ఆర్టిస్టుల డేట్లు అందుబాటులో లేకపోవడంతో పాటు సెట్ వర్క్ మరింత మెరుగు పరచాలనే ఉద్దేశంతో చిన్నవిరామం ఇచ్చారని, తిరిగి జూలై లేదా ఆగస్ట్ లో పునఃప్రారంభమవుతుందని అంతర్గత సమాచారం.ఒకవేళ ఇది నిజమైతే ప్యారడైజ్ మార్చ్ లో రావడం కష్టం. వేసవికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల వేగంగా తీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిస్థితులు దానికి సహకరించడం లేదని వినికిడి. నాని కూడా ఎలాంటి కమిట్ మెంట్స్ లేకుండా పూర్తిగా దీనికే అంకితమవుతున్నాడు. బయట ప్రచారం జరుగుతున్నట్టు ఇంకా ఓటిటి డీల్ కాలేదని తెలిసింది. నెట్ ఫ్లిక్స్ రెడీగా ఉన్నా రేట్ విషయంలో కంక్లూజన్ కు రాలేదని అంటున్నారు. చాలా ముఖ్యమైన పాత్రకు మోహన్ బాబుని తీసుకున్నారనే వార్త కూడా అధికారిక ధృవీకరణ దక్కించుకోలేదు. నెలల తరబడి ఇది గాసిప్ గానే ఫిలిం నగర్ వర్గాల్లో తిరుగుతోంది. ఒకరకంగా చెప్పాలంటే భారీ పొటెన్షియల్ ఉన్న పెద్ది, ది ప్యారడైజ్ లు క్లాష్ లేకుండా సోలోగా రావడమే మంచిది. ఒకపక్క పెద్దిని దర్శకుడు బుచ్చిబాబు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంకా చాలా టైం ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లకు ఎక్కువ సమయం దొరికేలా చూసుకుంటున్నారు. హైప్ పరంగా చూస్తే దీని మీద విపరీతమైన బజ్ వచ్చేసింది.



## ఈ సినిమాకు వెబ్ సిరీస్ ఎందుకు?


ఎంత పెద్ద బడ్జెట్ తో తీసినా ఎంత క్రేజీ క్యాస్టింగ్ ఉన్నా కంటెంట్ బాలేకపోతే ప్రేక్షకులు నిర్మొహమాటంగా మొదటి షోకే తిరస్కరించే రోజులివి. తెరవెనుక 24 క్రాఫ్ట్స్ ఎంత కష్టపడ్డారనేది ఆడియన్స్ కి అనవసరం. తన టికెట్ డబ్బుకు, సమయానికి న్యాయం చేశారా లేదా అనేది మాత్రమే చూసుకుంటాడు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా సినిమాని చంపడం సోషల్ మీడియా జమానాలో అయ్యే పని కాదు. కానీ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాత్రం ఈ వాస్తవాన్ని అంగీకరించేందుకు ఇష్టపడటం లేదు. సూర్యతో తీసిన రెట్రో మంచి చిత్రమని, థియేటర్లకు వెళ్ళినప్పుడు ఆడియన్స్ తనకు చెప్పారని మళ్ళీ అదే క్యాసెట్ వినిపిస్తున్నారు.రెట్రోని 40 నుంచి 50 నిమిషాల వరకు ఒక్కో ఎపిసోడ్ కి నిడివి పెట్టి వెబ్ సిరీస్ లా రిలీజ్ చేసే ఆలోచన ఉందని, కానీ నెట్ ఫ్లిక్స్ నుంచి అంత సానుకూల స్పందన రాలేదని చెప్పుకొచ్చారు. కొందరు ఉద్దేశపూర్వకంగా డబ్బులు ఖర్చు పెట్టి సినిమాలను నెగటివ్ చేస్తున్నారని, అలాంటి వాళ్లకు రెట్రో బలైపోయిందని అన్నారు. అసలు ఎవరి ప్రభావం లేని సామాన్య ప్రేక్షకులు, అభిమానులకు సైతం రెట్రో నచ్చలేదు. కలెక్షన్లలోనూ అది బయట పడింది. నిజంగా కథలో దమ్ముంటే ఎవరూ ఎవరిని ఆపలేరని చాలా సినిమాలు ఋజువు చేశాయి. కానీ కార్తీక్ సుబ్బరాజ్ ఇవన్నీ ఒప్పుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఇప్పుడు చేసిన పొరపాట్లు ఏవో గుర్తిస్తే భవిష్యత్తు అవి రిపీట్ కాకుండా చూసుకోవచ్చు. అలా కాకుండా నేనో క్లాసిక్ తీశాను, కావాలని చంపేశారు అంటే ఎవరూ సానుభూతి చూపరు. కంగువ టైంలోనూ సూర్య భార్య జ్యోతిక ఇదే తరహాలో బాగున్న సినిమాని కిల్ చేశారని, ఎంత కష్టపడి తీశారో మీకు తెలుసా అంటూ సీరియస్ గానే నిలదీశారు.

## బాహుబలిలో తమన్నాకి డూప్‌గా బిగ్ బాస్ భామ.. వద్దన్నా కూడా!

ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన క్రేజీ ప్రాజెక్ట్ బాహుబలి ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రభాస్, రానా, తమన్నా, అనుష్క, నాజర్ ప్రధాన పాత్రలలో ఈ చిత్రం రూపొందింది. ఈ చిత్రం తెలుగు సినిమా ఖ్యాతిని పెంచింది. అనేక రికార్డులు తిరగరాసింది. రెండు పార్ట్‌లుగా రూపొందిన ఈ చిత్రం హాలీవుడ్ ప్రముఖులని సైతం ఆశ్చర్యపరిచింది. అయితే ఈ చిత్రంలో తమన్నాకి డూప్‌గా బిగ్ బాస్ భామ భాను శ్రీ నటించిందట. ఈ విషయాన్ని తాజా ఇంటర్వ్యూలో తెలియజేసింది భాను. బాహుబలి సినిమాలో తమన్నా ఫ్రెండ్స్ లో ఒక క్యారెక్టర్ చేసిన భాను శ్రీ తమన్నా డూప్‌గా కూడా చేసినట్టు పేర్కొంది. నేను డ్యాన్సర్ గా చేస్తున్నప్పుడు తమన్నాకు డూప్ గా చేయమని ఆఫర్ ఇచ్చారు. అయితే అది బాహుబలి సినిమా అని నాకు తెలీదు. మొదట చేయను అని చెప్పాను. ఆ తర్వాత వాళ్ళు రెమ్యునరేషన్ బాగా పెంచడంతో ఓకే చెప్పాను. సెట్ కి వెళ్ళాక అది బాహుబలి సినిమా అని తెలిసింది. 17 రోజులు తమన్నాకు డూప్ గా నటించాను. ఆ తర్వాత నా యాటిట్యూడ్, యాక్టింగ్ చూసి తమన్నా ఫ్రెండ్ క్యారెక్టర్ కి తీసుకున్నారని పేర్కొంది భాను శ్రీ. ఈ అమ్మడు బిగ్ బాస్ తర్వాత ఢీ షోలో మెంటర్ గా చేసింది కానీ కొన్ని ఎపిసోడ్స్ తర్వాత మధ్యలోనే వెళ్ళిపోయింది.అందుకు గల కారణం కూడా తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ తర్వాత ఢీ ఆఫర్ వస్తే బిగ్ బాస్ టీమ్ కి చెప్పే ఆ షో చేశాను. కానీ అయిదు ఎపిసోడ్స్ పూర్తి అయిన తర్వాత నాకు ఫోన్ చేసి మీరు ఆ షో చేయొద్దు అన్నారు. నేను మీకు చెప్పినప్పుడు ఒకే అన్నారు కదా, అందుకే చేస్తున్నాను అని చెప్పాను. అయితే మా రీజన్స్ మాకు ఉన్నాయి. అగ్రిమెంట్ లో మీరు వేరే ఛానల్ షోలు చేయొద్దు అని ఉంది కదా అన్నారు. దాంతో మధ్యలో వెళ్ళిపోయా. నేను డ్యాన్సర్ గా కెరీర్ మొదలుపెట్టి ఢీలో ఒక డ్యాన్స్ టీమ్ కి మెంబర్ అంటే చాలా సంతోషంగా ఫీల్ అయ్యాను. కాని మధ్యలోనే వెళ్లిపోవాల్సి రావడం చాలా బాధ కలిగించిందని భాను శ్రీ ఇంటర్వ్యూలో పేర్కొంది.



# ఇరాన్‌లో ఏదో జరగబోతోంది.. సిట్యుయేషన్ రూమ్‌కు ట్రంప్!



**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరాన్ని ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదని అభిప్రాయపడ్డారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని అక్కడి మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలను భూగర్భంలో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి.

**ఫార్డోను ధ్వంసం చేయడం..**
**అమెరికాకు అత్యంత కీలకం**

ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతానికి పైగా శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాల్లో నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

**అణుకేంద్రాలపై దాడి..?**

ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగి రానుండటంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సిందే. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ దేశ విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలూ వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ఫైటర్‌జెట్లను మోహరిస్తుండటం టెన్షన్ పెంచుతోంది.

అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ "ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి" అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది.

**కాల్పుల విరమణ కంటే పెద్దదే..!**

మరోవైపు, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. "నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు.

# ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి



**వాషింగ్టన్:** ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య దాడులు ఉద్ధృతమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం దిశగా ప్రయత్నాలు చేయాలని గతంలో చెప్పిన ఆయన.. తాజాగా పూర్తి భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణను తాను కోరుకోవడం లేదన్నారు. అయితే, ఇరాన్ అణు సమస్యకు 'నిజమైన ముగింపు' ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కెనడాలో జరుగుతున్న జీ-7 శిఖరాగ్ర సమావేశం నుంచి అర్ధాంతరంగా అమెరికాకు పయనమైన ట్రంప్.. ఎయిర్ ఫోర్స్ వన్ ( అమెరికా అధ్యక్షుడి విమానం)లో విలేకరులతో మాట్లాడారు.

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఐదో రోజు కొనసాగుతోంది. యుద్ధం తీవ్రతరం కావొచ్చని.. పశ్చిమాసియా నుంచి ఈ ఉద్రిక్తతలు మిగతా ప్రపంచానికి విస్తరించవచ్చనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస ప్రకటలను, చేష్టలను, చర్యలను అన్వయించుకుంటున్నారు. అయితే.. ట్రంప్ మాత్రం ఊహకందని రీతిలో స్పందిస్తున్నారు. జీ7 సదస్సు నుంచి ఎయిర్‌ఫోర్స్ వన్‌లో బయల్దేరే ముందు తాను కాల్పుల విరమణ కోసం ప్రయత్నించడం లేదని.. అంతకు మించి ఉత్తమమైన మార్గం కోసం ప్రయత్నిస్తున్నానని మీడియా ప్రతినిధులతో అన్నారు. కాల్పుల విరమణ కాదు.. నిజమైన ముగింపు కోసం ప్రయత్నిస్తున్నాం. అది నిజమైన ముగింపుగా ఉండనుంది అని ట్రంప్ పేర్కొన్నట్లు బీబీసీ ఒక కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ప్రకటించడంపై ట్రంప్‌కు ప్రశ్న ఎదురైంది. ప్రస్తుతానికి అంతా సవ్యంగానే జరుగుతోంది. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లో అణు ఆయుధాలు కలిగి ఉండడానికి వీల్లేదు అని స్పష్టం చేశారాయన. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతాయన్న ట్రంప్.. రాబోయే రెండు రోజుల్లో మీరే చూస్తారని, అప్పటిదాకా ఎవరూ వెనక్కి తగ్గకపోవచ్చని సీబీఎస్ జర్నలిస్టును ఉద్దేశించి వ్యాఖ్య చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను బట్టి అమెరికా నుంచి దౌత్య వేత్తలను ఇరాన్‌తో చర్చలకు పంపించవచ్చని రాయిటర్స్ ఓ కథనం ఇచ్చింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లేదంటే పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్‌లలో ఎవరో ఒకరిని పంపొచ్చని ఆ కథనం ఉటంకించింది. ఇరాన్ నుంచి ప్రపంచానికి అణు ముప్పు పొంచి ఉందని చెబుతూ.. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట జూన్ 13వ తేదీ నుంచి దాడులు మొదలు పెట్టింది ఇజ్రాయెల్. ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు జరుపుతోంది. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలతో ఒకవైపు ఇరుదేశాల్లో ప్రాణ నష్టంతో పాటు మరోవైపు చమురు మార్కెట్ కుదేలు అవుతోంది. ఈ క్రమంలో.. జీ7 సదస్సును కుదించుకుని మరీ హడావిడిగా వాషింగ్టన్ బయల్దేరారు అధ్యక్షుడు ట్రంప్. అయితే కాల్పుల విరమణ కోసం ట్రంప్ ప్రతిపాదన చేశారంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రకటించగా.. కాసేపటికే అందులో వాస్తవం లేదని ట్రంప్ కొట్టిపారేశారు. జరగబోయేది మేక్రాన్‌కు తెలియదని.. అది కాల్పుల విరమణకు మించే ఉంటుందని ట్రంప్ సోషల్ ట్రూత్ వేదికగా ప్రకటించారు. న్యూక్లియర్ ఎలాంటి అణ్వాయుధాలను కలిగి ఉండడానికి వీల్లేదంటున్న ట్రంప్.. టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈలోపు.. ఆయన సిట్యుయేషన్ రూమ్‌లో జాతీయ భద్రతా మండలితో భేటీ అవుతుండడంతో 'ఏదో జరగబోతోందంటూ' చర్చ నడుస్తోంది.

# ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు చిల్లు.. రంగంలోకి 'మెరుపు కవచం'



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. గతంలో హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు ఇరాన్ చిల్లు పెట్టింది. ఆ దేశం ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో అధునాతన రక్షణ వ్యవస్థ 'మెరుపు కవచం'ను ఇజ్రాయెల్ రంగంలోకి దించింది. అసలేంటీ మెరుపు కవచం? ఇది ఎలా పని చేస్తుంది? హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థకు ఇరాన్ తూట్లు పొడిచింది. గతంలో ఉగ్రవాదులు ప్రయోగించిన వందలాది రాకెట్లను గాల్లోనే పేల్చేసిన ఈ వ్యవస్థ.. తాజాగా బలహీన పడినట్లు తెలుస్తోంది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ప్రధాన కార్యాలయాన్ని, ఆ దేశ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ల లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను 'ఐరన్ డోమ్' అడ్డుకోలేకపోయింది. అందుకే బరాక్ మెగెన్ లేదా ' మెరుపు కవచం' అని పిలిచే సరికొత్త రక్షణ వ్యవస్థకు ఇజ్రాయెల్ పని చెప్పింది. మధ్యధరా సముద్రం తీరంలోని ఇజ్రాయెల్ జలాల్లో మోహరించింది.

**అసలేంటీ మెరుపు కవచం?**

ఇజ్రాయెల్ ముద్దుగా 'బరాక్ మెగెన్' అని పిలుచుకునే ఈ గగనతల రక్షణ వ్యవస్థకు హీబ్రూ భాషలో లైటెనింగ్ షీల్డ్ (మెరుపు కవచం) అని అర్థం. ఇది ఆ దేశ అధునాతన నేవీ రక్షణ వ్యవస్థ. బరాక్ %వీశ% క్షిపణి రక్షణ వ్యవస్థకు సరికొత్త రూపం. డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల దాడుల నుంచి తమ యుద్ధ నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇజ్రాయెల్ ఈ వ్యవస్థను రూపొందించింది. అత్యాధునిక సార్-6 యుద్ధ నౌకలకు రక్షణగా ఈ వ్యవస్థను ప్రస్తుతం వినియోగిస్తోంది. ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.

**ఎలా పని చేస్తుంది?**

రాడార్, కమాండ్ సిస్టమ్స్ ఆదేశానుసారం ' బరాక్ మెగెన్' పని చేస్తుంది. శత్రు క్షిపణులను దూరం నుంచే గమనించి మెరుపు వేగంతో దాడి చేస్తుంది. ఒకేసారి వివిధ రకాల క్షిపణులను ప్రయోగించగలిగే స్మార్ట్ వర్టికల్ లాంచర్ సెట్ దీనికి అమరుస్తారు. స్వల్ప శ్రేణి, మధ్య శ్రేణి, సుదూర లక్ష్యాలను కూడా బరాక్ మెగెన్ ఛేదించగలదు. నౌక ఉపరితలం నుంచి ప్రయోగించేందుకు వీలుగా దీనిని అభివృద్ధి చేశారు. అంతేకాకుండా శత్రు క్షిపణులు ఏ కోణంలో వచ్చినా వాటిని ఛేదించే సత్తా 'బరాక్ మెగెన్'కు ఉంది. 360 డిగ్రీల కోణంలో.. ఒకేసారి పలు లక్ష్యాలను ఛేదించవచ్చు. అంతేకాకుండా ఒకే లాంఛర్ నుంచి అన్ని రకాల క్షిపణులను ప్రయోగించే వెసులుబాటు ఉంది.

**2022లో తొలి ప్రయోగం**

ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ రక్షణ వ్యవస్థను తొలిసారిగా నవంబర్ 2022లో పరీక్షించారు. సార్-6 యుద్ధనౌక నుంచి ఐఎన్ఎస్ మెగెన్‌ను పరీక్షించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఐఎన్ఎస్ మెగెన్ లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించినట్లు పేర్కొంది.

**భారత్ సహకారంతో బరాక్-8**

ఇజ్రాయెల్ బరాక్ మెగెన్‌తో పాటు బరాక్-8 అనే మరో క్షిపణి రక్షణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేసింది. దీని కోసం భారత్‌తో కలిసి పని చేసింది. భూమిపై నుంచి గాల్లోకి ప్రయోగించేందుకు వీలుగా బరాక్-8 రక్షణ వ్యవస్థను ఇజ్రాయెల్, భారత్‌కు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ రక్షణ వ్యవస్థను ఎయిర్ క్రాఫ్ట్, డ్రోన్లు, యాంటీ షిప్ మిసైల్స్, బాలిస్టిక్ క్షిపణులను అత్యంత కచ్చితత్వంతో అడ్డుకునేలా రూపొందించారు. ఇది 20 కి.మీ ఎత్తులో వస్తున్న 100కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. బరాక్ మెగెన్ లాగానే ఈ రక్షణ వ్యవస్థను కూడా నౌకాదళం కోసం ఇజ్రాయెల్ వినియోగిస్తోంది. యుద్ధ నౌకపై నుంచే కాకుండా నేలపై నుంచీ దీనిని వినియోగించుకోవచ్చు.

## అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే మార్గాలు.. 'నో ఫ్లైయింగ్ జోన్'గా..!



**శ్రీనగర్:** మంచు లింగాన్ని దర్శించుకోవడానికి ఏటా వేల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్రకు వెళ్తారు. ఈ ఏడాది కూడా మరికొద్ది రోజుల్లో ఈ వార్షిక యాత్ర ప్రారంభం కానుంది. అయితే, ఇటీవల పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ యాత్రకు భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇందులో భాగంగానే.. అమర్‌నాథ్ యాత్ర వెళ్లే అన్ని మార్గాలను 'నో ఫ్లయింగ్ జోన్ 'గా ప్రకటించింది. ఈ మేరకు జమ్మూకశ్మీర్ హోం శాఖ మంగళవారం దీనిపై ఉత్తర్వులు జారీ చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సాధారణంగా అమర్‌నాథ్ యాత్రకు పహల్గాం మార్గంతో పాటు బాల్తాల్ మీదుగా యాత్రికులు వెళ్తుంటారు. ఈ రెండు మార్గాలను 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. ఈ మార్గాల్లో జులై 1 నుంచి ఆగస్టు 10 వరకు మానవ రహిత వైమానిక వాహన వ్యవస్థలు, డ్రోన్లు, బెలూన్లు వంటివి ఎగరవేయడంపై నిషేధం విధించారు. అయితే, అత్యవసర వైద్య తరలింపు, విపత్తు నిర్వహణ, భద్రతా దళాల నిఘా వంటి సందర్భాలలో ఈ ఆంక్షలు వర్తించబోవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పూర్తి ఎస్‌వోపీని త్వరలోనే జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా సజావుగా, శాంతియుతంగా సాగడానికి ఈ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అంతేగాక, యాత్రికులకు అదనపు రవాణా సదుపాయాలను కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు..



బీజేపీ తీరుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 4న చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటకు బాధ్యత వహిస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ హోంమంత్రి పరమేశ్వర రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఫ్రీడమ్ పార్కులో బీజేపీ ఆందోళనకు దిగడంపై సిద్ధరామయ్య స్పందించారు. తనను రాజీనామా చేయమని డిమాండ్ చేసే నైతిక హక్కు బీజేపీకి లేదని సిద్ధరామయ్య మండిపడ్డారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..? అని ఆయన ప్రశ్నించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారని నిలదీశారు. అంతకుముందు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి 140 మంది మరణించారని, అందుకు బాధ్యత తీసుకుని ఎవరూ రాజీనామా చేయలేదు ఎందుకని సిద్ధరామయ్య ప్రశ్నించారు. అయినా నన్ను నేను రక్షించుకోవడానికి ఈ ఉదాహరణలు చెప్పడంలేదని, రాష్ట్రంలో ఏది జరిగినా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం కరెక్టు కాదని అన్నారు.


## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

ఇంటర్నెట్‌డెస్క్: ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే అక్కడి బ్యాంకులపై సైబర్ దాడులకు పాల్పడుతోంది. దీంతో వినియోగదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు వెలువడుతున్నాయి. ఆ బ్యాంక్ కస్టమర్లు ఏటీఎంల నుంచి నగదు తీసుకునేందుకు వీలుపడటం లేదు. ఇరాన్‌లోని పలు గ్యాస్ స్టేషన్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు సెఫా బ్యాంక్ ద్వారానే జరుగుతుంటాయి. దీనిపై సైబర్ దాడికి పాల్పడితే.. దాని ప్రభావం గ్యాస్ స్టేషన్ల నిర్వహణపైనా పడుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. అప్రమత్తమైన సాంకేతిక నిపుణులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు తాజా పరిస్థితులపై ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ అధికార ప్రతినిధి స్పందించారు. బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. వినియోగదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మరోసారి దాడులకు పాల్పడిన ఇజ్రాయెల్

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడులు ఐదో రోజు కొనసాగుతున్నాయి. అణు స్థావరాలు, కీలక ప్రాంతాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ మరోసారి విరుచుకుపడింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలో ఫైటర్ జెట్లతో బాంబుల మోత మోగించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది.

## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం



**పుదుచ్చేరి:** భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశమని, భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తెలిపారు. దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని ఆయన ప్రజల్ని కోరారు. జాతీయ విద్యా విధానం 2020ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ విధానం విద్యా వ్యవస్థలో గేమ్‌ఛేంజర్‌గా మారుతుందన్నారు. పాండిచ్చేరి వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొందరు భాషలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్దంలో అద్భుతమైన ప్రగతి జరిగిందని, దీని వల్ల భారత్ ఆకాంక్షల దేశంగా మారిందని ఆయన అన్నారు. భాషల ఆధారంగా ఎలా విభజిస్తారని ఆయన ప్రశ్నించారు. భాషల అంశంలో ఏ దేశం కూడా భారత్ అంత సంపన్నంగా లేవన్నారు. సంస్కృత భాషకు విశ్వవ్యాప్తంగా ప్రాముఖ్యత ఉందని, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, పాలీ, ప్రాకృతి, బెంగాలీ, అస్సామీతో పాటు 11 క్లాసికల్ బాషలు ఉన్నట్లు చెప్పారు. పార్లమెంట్‌లో 22 భాషల్లో చర్చలు చేపట్టేందుకు సభ్యులకు అవకాశం ఉందన్నారు. మన భాషలు సమగ్రతకు నిదర్శనమని, ఐకమత్యం కోసం సనాతనం అదే బోధిస్తుందని ధన్‌ఖర్ తెలిపారు. ఆత్మ పరిశోధన చేసుకోవాలని, దానికి తగినట్లు వృద్ధి కావాలన్నారు. మన లక్ష్యాలను తెలుసుకుని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని అన్నారు. ఎన్ఈపీ పాలసీని అమలు చేయాలని రాష్ట్రాలను కోరారు. మన అబ్బాయిలు, అమ్మాయిలు ఆ లబ్ధిని పొందాలన్నారు. రాజకీయ నాయకులు ఎన్ఈసీ పాలసీకి భంగం కలిగించవద్దు అన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.